
C. M. Veerabhadra Sharma.

సూ॥ వాక్యాన్తగతపదానాంచ॥ వృ॥ వాక్యాన్తగతపదస్యన
స్య లుగ్వాస్యాత్॥

వాక్య,వాక్యములయొక్క, అన్త-అవసానమును, గత-పొందిన, పదములయొక్కయు, ద్రుతస్య-నకారమునకు, లుక్ - లోపముగా స్యాత్ - అగుననఁగా వాక్యంబులతుదినుండెడిపదంనకులోపము వికల్పముగా నగునని తాత్పర్యము. వాక్యమనఁన్విత పదసమూహమును పద్యపాదంబును॥ ఉ॥ అతఁడువో అలరెనెత్తానికళివనాగ్రసీమ-సాత్యకతేయుఁ గొల్చె దులు॥

సూ॥ నలడాదేరంతరుతశ్చ॥ వృ॥ మధ్యవర్తినోనలడాదేఃపర
స్యోకారస్యలుగ్వాస్యాత్॥

అన్తః. నడుమనుండెడి, నలడాదేః. నకార లకార డకారములు లవర్ణముకంటెఁ బరంబయిన, ఉతశ్చ-ఉకారమునకును, లువా-వికల్పముగా, స్యాత్-అగును, అనఁగాఁ బదంబుల నడుమ డాదివర్ణంబుకంటెఁ బరంబగు నుకారమునకు లోపమువి గునని తాత్పర్యము॥ ఉ॥ ప్రనుక-ప్రన్క, కీనుక. కిన్క, మినుకు, విలుక-విల్క, పలుకులు-పల్కులు కడుపు-కడ్పు అదిశబ్దము, మురువు, దొరువు-దొర్వు, కాఱుపోతు- కాఱ్పోతు, ఇత్యాబులు॥

సూ॥ అన్యేషాంచప్రయోగమహితానామ్॥ వృ॥ ప్రయోగమహి
తానామన్యేషామచాంలుగ్వాస్యాత్॥

ప్రయోగమహితానామ్. ప్రయోగ ప్రయోగముచేత,మహితా ములగు- అన్యేషాంచ, ఇతరములగు-అచ్చులకును, లుక్,లోప వికల్పముగా స్యాత్ అగును॥ అనఁగా నలడాదులకంటెఁ బరములగు అచ్చులకును, ప్రామాణిక ప్రయోగంబుగలయెడలలోపంబు వికల్ప గునని తాత్పర్యము॥ ఉ॥ ఉసికె, ఉస్కె- కలికి కల్కి- బుడిపి బుడ్పి-పట్టి

ఉంగరము, ఉంగ్రము, ఇత్యాదులూహ్యంబులు ॥ ప్రయోగమహితానామ నుటవలన తలియ గద్దియ తామర ముంగల ఇత్యాదులయందు లోపంబు గలుగదు, ఈప్రయోగమహితత్వవిశేషణంబు పూర్వసూత్రంబునందు గ్రహింప వలయు దానివలన, ఏనుఁగు, అడుగు మడుఁగు వడుగు. ఇత్యాదుల యందులోపంబుగలుగదు॥

౪౪॥ సూ॥ ఇతి శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్దచిన్తామణౌ ద్వితీయస్సంధి పరిచ్ఛేదః॥

టీ॥ శ్రీ సకల భాషావాగను శాసనుండగునన్నయ భట్టారకు చేత విరచింపఁబడిన యాంధ్ర శబ్దచిన్తామణియందు రెండవది యైన సంధిపరిచ్ఛేదము.

ముగిసెను.



అజంతపరిచ్ఛేదము.

౧॥ సూ॥ డుమువులవః ప్రథమా స్యాత్॥ వృ॥ డు-ము-వు-లు॥ ఇతివర్ణకాః ప్రథమావిభక్తిస్స్యాత్॥

టీ॥ డుమువులవః-డుమువులు అనునవి, ప్రథమా-ప్రథమావిభక్తి, స్యాత్-అగును, అనఁగా డు ము వు లు అనువర్ణకములు-ప్రథమావిభక్తులని తాత్పర్యము॥

౨॥ సూ॥ కూర్చిలనునయో భవేద్ద్వితీయాతు॥ వృ॥ కూర్చి-ల-ను-ని-ఇతివర్ణకాః ద్వితీయావిభక్తిర్భవేత్॥

టీ॥ ద్వితీయాతు-ద్వితీయావిభక్తియైతే, కూర్చిలనునయః-కూర్చి-ల-ను-ని-అనునవి-భవేత్-అగును అనఁగాఁగూర్చి-ల-ను-ని-అనువర్ణకములు ద్వితీయావిభక్తులని తాత్పర్యము॥

౩॥ సూ॥ తోఁచేతతోడచేచతృతీయాయాః॥ వృ॥ తోఁ-చేత-తోడ-చే వర్ణకాస్తృతీయాయాస్స్యుః॥

టీ॥ తృతీయాయాః-తృతీయావిభక్తికి, తోఁచేతతోడచేచ-తోఁచేతతోడ చే, అనునవి- స్యుః - అగుననఁగాఁదోఁ చేత - తోడ చే అనువర్ణకములు, తృతీయా విభక్తులని తాత్పర్యము॥

౪॥ సూ॥ కొఱకుకయిచతుర్థ్యాస్థ్సః॥ వృ॥ కొఱకు కయి-ఇతివర్ణకాశ్చతుర్థ్యాస్థ్సః॥

టీ॥ చతుర్థ్యాః-చతుర్థీవిభక్తికి, కొఱకుకయి-కొఱకుకయిఅనునవి, స్థః-అగుచున్నవి- అనఁగాఁగొఱకు, కయిఅనువర్ణకములు చతుర్థీవిభక్తులని తాత్పర్యము॥

౫॥ సూ॥ పట్టివలనకంటెఇతిపఞ్చమీ॥ వృ॥ పట్టి-వలన, కంటే ఇతివర్ణకాః పంచమీవిభక్తిస్స్యాత్॥

టీ॥ పట్టివలనకంటే ఇతి-పట్టివలనకంటే అని- పఞ్చమీ పంచమీ విభ

క్తి, స్యాత్ అనుననంగాఁబట్టి, వలన - కంటే అనువర్ణకములు పంచమీవి భక్తులని తాత్పర్యము॥

౫॥ సూ॥ అథలోపలకికుయొకాః-న్యా॥ వృ॥ లోపల-కి కు-యొకట-ఇతివర్ణకాఃషష్ఠీవిభక్తిస్స్యాత్॥

టీ॥ అథ పిమ్మట,లోపలకికుయొకట, లోపల-కి-కు-యొకట-అనునవి అన్యా-ఇతరమైనవిభక్తి అనఁగాషష్ఠీవిభక్తి, స్యాత్ - అగుననఁగాలోపల-కి-కు-యొకట, అనువర్ణకములు షష్ఠీవిభక్తులని తాత్పర్యము॥

౬॥ సూ॥ అంద్వింపునాస్తుసప్తమీ॥వృ॥ అందు-ఇందు న-ఇతివర్ణకాః సప్తమీవిభక్తిస్స్యాత్॥

టీ॥ అంద్వింపునాస్తు- అందు, ఇందు-న- అనునవియైతే, సప్తమీవిభక్తి-స్యాత్- అగుననఁగాఅందు- ఇందు - న, అనువర్ణకములు సప్తమీవిభక్తులని తాత్పర్యము॥

౭॥ సూ॥ ఓయీాత్యామన్త్రణంచవికృతౌస్యాత్॥వృ॥ వికృతౌసంబోధనంచ ఓయీఁతిస్యాత్॥

టీ॥ వికృతౌ - ఆంధ్రభాషయందు, ఆమన్త్రణంచ- సంబోధనమును, ఓయీాతి- ఓయియని, స్యాత్ - అగుననఁగా నాంధ్రభాషయందు సంబోధనంబోయిపదంబుచేనగునని తాత్పర్యము॥ ఈయోయిపదంబుపొదలియువర్ణ మునకుమహదామంత్రణంబునందు వికల్పముగా అమహదామంత్రణంబునని త్యంబుగా లోపంబుగలుగు, నీచత్వమిత్రత్వంబులర్థంబగునప్పుడుపుంవాచకంబున-రి-యనియు, స్త్రీవాచకంబున,సీ-యనియునాదేశంబులగు॥ ఉ॥ ఓయిరాముఁడ-ఓరాముఁడ, ఓచెలి- ఓమృగమ-ఓవనమ-ఓరిదురాత్మ, ఓరిచెలికాఁడ-ఓసిదురాత్మురాల, ఓసీచెలి ఇత్యాదులు॥

౮॥ సూ॥ స్త్రీపశుజడాన్వినాన్యేమహదాఖ్యాః॥వృ॥స్పష్టం॥

టీ॥ స్త్రీపశుజడాన్-స్త్రీపశుజడములను-వినా, తక్క-అన్యే-ఇతరములు-మహదాఖ్యాః- మహత్తులను పేరుగలవి - స్యుః, అగుననఁగా స్త్రీలుతిర్యగ్జంతువులు అచేతనములు అమహత్తులను పేరుగలవి యితరములు మహత్తులని తాత్పర్యము॥

౧౦॥ సూ॥ తద్విశేషణాశ్చాపి।

టీ॥ తత్-వానియొక్క, విశేషణాశ్చాపి, విశేషణములును మహదాఖ్యాః-మహత్తులనుపేరుగలవి- అనఁగానమహచ్ఛబ్దవిశేషణములు అమహత్తులని మహచ్ఛబ్దవిశేషణములు, మహత్తులని తాత్పర్యము॥

౧౧॥ సూ॥ మహతోఽతఉద్విభక్తౌ। వృ॥ మహద్వాచకస్యాతోఽవిభక్తౌ పరతఉకారస్స్యాత్॥

టీ॥ మహతః- మహచ్ఛబ్దముయొక్క, అతః-అకారమునకు, విభక్తౌ విభక్తిపరంబగునప్పుడు - ఉత్, ఉకారము- స్యాత్ - అగుననఁగా విభక్తిపరముగనప్పుడు మహచ్ఛబ్దసంధియగునకారంబునకు ఉకారంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రాముండు-రాములు, ఇత్యాదులు॥

౧౨॥ సూ॥ మహతస్సోర్డుజనితోభవేత్పుంసి॥ వృ॥ అనితోమహద్వాచకాత్పరస్యసుప్రత్యయస్యడుజాదేశస్స్యాత్పుంసి॥జకారస్యేత్వాత్తస్యలోపః॥సానునాసికోచ్చారణంతత్।ఇతి॥ జిత్వాద్బిందుపూర్వకంస్యాదత ఎవడువర్ణకస్య బిందుపూర్వకత్వమ్॥

టీ॥ అనితః- ఇకారాంతముగాని, మహతః - మహచ్ఛబ్దముయొక్క, సోః-సుప్రత్యయమునకు, డుజ్-డుజాదేశము, పుంసి- పుంలింగమందు, భవేత్- అగు ననఁగాఁ బుంలింగమందికారాంత వ్యతిరిక్త మహచ్ఛబ్ద సుప్రత్యయంబునకు డుజ్ఞువచ్చునని తాత్పర్యము జకారంబిత్తుగావునదానికి లోపంబుగలుగును సానునాసికోచ్చారణంజిత్ అనుటవలన జకారంబిత్తుగాఁగలది బిందుపూర్వకంబగును గావున డువర్ణకంబునకు బిందుపూర్వకత్వంబు॥ ఉ॥ రాముండు-సుగుణాభిరాముండు, ఇత్యాదులు పుంసియనుటవలన దశరథాపత్యము, ఇత్యాదులందును, మహతఃఅనుట వలన వృక్షము, ఇత్యాదులందును- అనితఃఅనుటవలనహరి-ఇత్యాదులందు వర్ణకంబులేదు, క్వచిదమహతోపిమహత్త్వ విశిష్టాయాండుజ్ ॥ ఒకానొకచోట నమహచ్ఛబ్దంబునకు మహత్వవిశిష్టంబగుడు జ్ఞువచ్చును।ఉ॥ సముద్రుండు- మేఘుండు ఇత్యాదులు॥

టీ॥ కర్మప్రవచనీయుకే- కర్మప్రవచనీయార్థమందు, ఊర్చి- ఊర్చి, వాచకము- స్యాత్- అగునదిగాఁ గర్మప్రవచనీయయు ద్వితీయా అనుసూత్రమందు విధింపబడిన ద్వితీయాకూర్చియనియు గునని తాత్పర్యము॥ ఉ॥ జపముఁ గూర్చిపలికెను, ఇత్యాదిః॥

౧౯॥ సూ॥ మహతో నితౌ విభక్తౌటా దౌ వచనద్వయే క్రమేణ స్తః॥ వృ॥ మహచ్ఛబ్దస్య తృతీయాదివిభక్తౌ పరత ఏకవచనబహువచనయోః క్రమేణ నీవర్ణాగమౌ స్తః॥

టీ॥ మహతః- మహచ్ఛబ్దమునకు, టాదౌ- తృతీయ మొదలుగాఁగల, విభక్తౌ- విభక్తి పరమగుచుండఁగా, వచనద్వయే- ఏకవచన బహువచనముల యందు, క్రమేణ- క్రమముగా, నితౌ - నీవర్ణాగమములు స్తః- అగుచున్నవి, అనఁగా మహచ్ఛబ్దంబునకుఁ దృతీయాది విభక్తిపరమగునప్డు నేకవచనంబున న్యాగమంబును బహువచనంబున లాగమంబును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రామునిచేతన్- రాములచేతన్, రామునితో అకున్- రాములకో ఇత్యాదులు, ఇచట మహతః అను నేకవచననిర్దేశముచేత నేకవచనమందు వచ్చినట్టి న్యాగమము మహచ్ఛబ్దరియందు బహువచనమందు వచ్చినట్టి లాగము మహాంద మహతా స్వాధారణము ని దెలియవలెను॥

౨౦॥ సూ॥ టాదివిభక్తౌ నేర్నేత్యేకే॥

టీ॥ టాదివిభక్తౌ-టా, తృతీయైకవచనము-ఆది- మొదలుగాఁగల- విభక్తౌ - విభక్తిపరమగుచుండఁగా, నిః- న్యాగమము, నేతి- లేదని, ఏకే- కొందఱు- అనఁగా, టాదివిభక్తిపరంబగునప్డు న్యాగమంబు లేదని కొందఱందురని తాత్పర్యము॥ ఉ॥ రాముచేతన్- రాముకొఱకున్, ఇత్యాదులు॥

౨౧॥ సూ॥ నామ్నః సంబోధనే డుజ్ నేత్యన్యే॥ వృ॥ సంబోధ్యనామ్నో డుజ్ నేత్యన్యే॥

టీ॥ నామ్నః సంబోధనమందు, డుజ్- డుజాదేశము, నేతి- లేదని, అన్యే- ఇతరులు, అనఁగా సంబోధనమునందు డుజ్ లేదని యితరు లందురని తాత్పర్యము॥ ఉ॥ ఓరామ (ఏక్షా ।స్యాన్యంబుద్ధారిలోపః) ఇత్యాది-యుపమంబున, ఏక్షా ।స్యాన్యంబుద్ధాః అను సంస్కృత వ్యాకరణముచేత సుప్రత్యయంబు లోపించుచున్నదని తెలియవలెను॥

౨౨॥ సూ॥ టాసశ్చేతః॥ వృ॥ తృతీయాయాశ్చేతవర్ణకస్స్యాత్॥

టీ॥ టాసః-తృతీయావిభక్తికి, చేతః-చేతవర్ణకము, స్యాత్-అగును-అనఁగాఁదృతీయైకవచన బహువచనములకుఁ జేతవర్ణకంబాదేశంబుగా వచ్చునని తాత్పర్యము - చేతవర్ణకంబుచేవర్ణకంబునకు పలక్షణము॥ ఉ॥ రామునిచేత-రామునిచే, రాములచేత-రాములచే, ఇత్యాదులు॥

౨౩॥ సూ॥ ఙేసఃకయికొఱకూ॥ వృ॥

టీ॥ ఙేసః-చతుర్థీవిభక్తికి, కయికొఱకూ-కయికొఱకువర్ణకములు, స్తః అగుచున్నవి-అనఁగాఁజతుర్థీవిభక్తికిఁగయికొఱకు వర్ణకంబులాదేశంబులుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రామునికయి-రాములకయి, రామునికొఱకు, రాములకొఱకు-ఇత్యాదులు॥

౨౪॥ సూ॥ ఙసిసఉచ్యతేవలనః॥ వృ॥ పంచమ్యాఃవలనవర్ణకస్స్యాత్॥

టీ॥ ఙసిసః-పంచమీవిభక్తికి-వలనః-వలనవర్ణకము-ఉచ్యతే-చెప్పఁబడుచున్నది-అనఁగాఁబంచమీవిభక్తికివలన వర్ణకంబాదేశంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రామునివలన-రాములవలన, ఇత్యాదులు॥

౨౫॥ సూ॥ నఃక్వా॥ వృ॥ కువర్ణకేపరేనకారాగమస్స్యాత్॥

టీ॥ క్వా-కువర్ణకముపరముగుచుండఁగా, నః-నాగమము, స్యాత్-అగును-అనఁగాను కారాంతంబుకంటెఁ బరంబయిన షష్ఠ్యేకవచనంబునకుఁ గువర్ణకంబాదేశంబగునప్పుడు నకారంబు పూర్వాగమంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రామునకు-గురునకు, (ఉకారాంతపది) ఇత్యాదులు-ఈ నకారంబు ఉకారాంతపదంబులకుఁ దఱుచుగానగు॥ ఉ॥ విధాతృనకు, సవితృనకు - ఇత్యాదులు॥

౨౬॥ సూ॥ ఙసఃకురనితాప॥ వృ॥ ఇకారాంతభిన్నానాంషష్ఠ్యాఃకు
వర్ణకస్స్యాత్॥

టీ॥ అనితాప-ఇకారాంతములుగానిశబ్దములయొక్క, ఙసః-షష్ఠీవిభక్తికి, కుః-కువర్ణకము, స్యాత్-అగును, అనఁగా, ఇకారాంతవ్యతిరిక్తంబులగుశబ్దంబుల షష్ఠీవిభక్తికిఁగువర్ణకంబాదేశంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రామునకు-రాములకు, ఇత్యాదులు॥

౨౭॥ సూ॥ అందు ఙేః॥ వృ॥ సప్తమ్యాః అందువర్ణకస్స్యాత్॥

టీ॥ ఙేః-సప్తమీవిభక్తికి, అందు- అందువర్ణకము, స్యాత్-అగును అనఁగా సప్తమీవిభక్తికి అందు వర్ణకంబాదేశంబుగా వచ్చునని తాత్పర్యము ॥ ఉ॥ రామునియందు - రామునందు, రాములయందు - రాములందు, ఇత్యాదులు॥

౨౮॥ సూ॥ సన్నిధవర్తినామిందుః॥ వృ॥ సమీపబోధకేదంశబ్దార్థస్యాధికరణత్వవివక్షాయాం ప్రకృతిప్రత్యయసముదాయస్యేందువర్ణకస్స్యాత్॥

టీ॥ సన్నిధవర్తినామ్-సమీపబోధకశబ్దములకు- ఇందు - ఇందువర్ణకము- స్యాత్ - అగును, అనఁగా సమీపవర్తియగు నిదమ్ శబ్దార్థమునకధికరణత్వమును వివక్షించునపుడు ప్రకృతిప్రత్యయసముదాయంబునకు, ఇందువర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ ఇందు భుజియించె, ఇందు శయనించె- ఇందలిరత్నసానువులు- ఇత్యాదులు॥

౨౯॥ సూ॥ తోడ సహార్థే టాసః॥ వృ॥ సహయుక్తేఽప్రధాన ఇతి సూత్రవిహితతృతీయాయాస్తోడవర్ణకస్స్యాత్, తోవర్ణకస్యాప్యుపలక్షణమేతత్॥

టీ॥ సహార్థే సహార్థమందు, టాసః- తృతీయావిభక్తికి తోడ - తోడవర్ణకము, స్యాత్-అగును-అనఁగా సహయుక్తేఽప్రధానే అను సూత్రమందు విధింపఁబడిన తృతీయావిభక్తికిఁ దోడవర్ణకంబువచ్చునని తాత్పర్యము తోడవర్ణకంబు, తోవర్ణకంబునకు సలక్షణము। ఉ॥ రామునితోడవచ్చెసీత- రామునితోవచ్చెసీత ఇత్యాది(ఏతత్తోడతోవర్ణకౌ ఉక్తికర్మశ్రోతావపి యుజేరర్థయోగాదపి స్యాత్) ఈ తోడతోవర్ణకములు ఉక్తికర్మంబు శ్రోతయగునపుడును- యుజిరర్థయోగాదులయందును॥ ఉ॥ రామునితోడ నిట్లనియె, రామునితో నిట్లనియె- దానితోఁ గలసె, దానితోఁ దుల్యము- చక్రముతోఁ దునిమె దయతోఁ బ్రోచె, నాటితో ముగిసె, గురునితోఁ జదివె - ఇత్యాదులూహ్యంబులు॥

30॥ సూ॥ పట్టిఙసిపఞ్చమ్యుస్ హేతౌ॥ వృ॥ విభాషాగుణేఽస్త్రియామితి సూత్రవిహితపంచమ్యాః పట్టివర్ణకస్స్యాత్॥

టీ॥ గుణే-గుణము, హేతౌ-కారణముగుచుండఁగా, పఞ్చమీతు- పంచమీవిభక్తియయితే-పట్టిలి, పట్టియనిస్యాత్ అగుననఁగా విభాషాగుణేస్త్రి యామ్-గను సూత్రమందు విధింపఁబడిన పంచమీ విభక్తికిఁబట్టి వర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ జ్ఞానముఁబట్టి మోక్షము, జాడ్యముఁబట్టిబద్ధుఁడు- ఇత్యాదులు॥

౩౧॥ సూ॥ కంటెన్యారాదాదేః॥ వృ॥ అన్యారాదితిసూత్రవిహితపంచమ్యాఃకంటేవర్ణకస్స్యాత్॥

టీ॥ అన్యారాదాదేః- అన్యారాదితరర్త ఇత్యాదిసూత్రమందువిధింపఁబడిన పంచమీ విభక్తికిఁగంటె వర్ణకంబాదేశంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రాముకంటెనితరుఁడు, వానికంటెనధికుఁడు, దానికంటెసమీపము దానికంటెదూరము దానికంటెదూర్పు, ఇత్యాదులు॥

౩౨॥ సూ॥ లోపలనిర్ధారణోద్భవాషష్ఠీ॥ వృ॥ యతశ్చనిర్ధారణమితి సూత్రవిహితషష్ఠ్యాఃలోపలవర్ణకస్స్యాత్॥

టీ॥ నిర్ధారణోద్భవా- నిర్ధారణ- నిర్ధారణార్థమందు, ఉద్భవా- పుట్టిన, షష్ఠీ- షష్ఠివిభక్తి, లోపల, లోపలయని - స్యాత్-అగును, అనఁగాయతశ్చనిర్ధారణమను సూత్రమందు విధింపఁబడిన షష్ఠివిభక్తికి లోపల వర్ణకంబాదేశంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ దేవతలలోపల-సీత యధికురాలు, ధేనువులలోపల- కపిలధేనువునుంచిది, ఇత్యాది॥

౩౩॥ సూ॥ యొక్కరుచశేషేషష్ఠీ॥ వృ॥ స్పష్టం॥ షష్ఠీశేషేఇతిసూత్రవిహితషష్ఠ్యాఃయొక్కరువర్ణకస్స్యాత్॥

టీ॥ శేషే - శేషార్థమందువిధింపఁబడిన, షష్ఠీ-షష్ఠివిభక్తి, యొక్కరు, యొక్కరుయని, స్యాత్-అగును, అనఁగాషష్ఠీశేషే అనుసూత్రమందు విధింపఁబడి షష్ఠి విభక్తికి యొక్కరువర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రాముని యొక్కరు గుణములు, రాజుయొక్కరుపురుషుఁడు, ఇత్యాదులు॥

౩౪॥ సూ॥ విషయసమిత్రాదిజాతర్థే న్యా॥ వృ॥ విషయసమిత్రాద్యర్థేషుసప్తమీప్రథమాతుల్యాభవతి॥ఆదిశబ్దేనసతిసప్తమీగృహ్యతే॥

టీ॥ విషయనిమిత్తాదిషు-విషయనిమిత్తాద్యర్థములందు; భావే-ఆగు; అన్యత్ర-ఇతరవిభక్తి అనఁగా సప్తమీవిభక్తి-తథైవ-ఆప్రకారము, అనఁగా విషయనిమిత్తాద్యర్థంబులందుఁ గలిగిన సప్తమీవిభక్తి ప్రథమాసమముగానే యగునని తాత్పర్యము, ఆదిశబ్దముచేత సతిసప్తమి గ్రహింపఁబడు॥ ఉ॥ దేవతలు విషయము భక్తి- చన్నము నిమిత్తము పులినిఁ జంపె, భృత్యులు ప్రభుఁ డిడుకొనఁగ వచ్చె, ఇత్యాదులు॥

౩౪॥ సూ॥ స్యాదమహతాం విభక్తౌ సోశ్చ ము ॥ వృ॥ అమహద్వాచకానాం ప్రథమైకవచనస్య మువర్ణకః స్యాదన్యత్ర విభక్తౌ పరే నుగాగమః॥

టీ॥ అమహతామ్- అమహచ్ఛబ్దములకు విభక్తౌ-విభక్తి పరమగుచుండఁగా, సోశ్చ, ప్రథమైకవచనమునకును, ము- మువర్ణకము, స్యాత్, అగును, అనఁగా, అమహచ్ఛబ్దంబుల ప్రథమైకవచనంబునకు మువర్ణకం బాదేశంబుగా నగుఁ బ్రథమాబహువచనంబు మొదలుగాఁ గల తక్కిన విభక్తులు పరములగునపుడు నుగాగమంబుగా నగునని తాత్పర్యము॥ ఉ॥ వనము వనములు, వనమును వనముల, ఇత్యాదులు॥

౩౫॥ సూ॥ తదుపరి పుత్వం బూ ప్రాచామ్॥ వృ॥ మువర్ణకాత్పరం పుత్వం ప్రాచాం స్యాల్లేమ్బూ వర్ణకౌ స్తః॥ సలోపేశ్చేతి వక్ష్యమాణ సూత్రే చ కారాన్మువర్ణక సంబంధ్యుకార లోపేసంశ్లేషసంజ్ఞ స్యాత్ ॥ బువర్ణకేప రే పూర్ణబిందుశ్చ స్యాత్॥

టీ॥ తదుపరి- ఆమువర్ణకముమీఁద, పుత్వం- వెండియు, మూ బూ-మువర్ణకము బువర్ణకము॥- ప్రాచామ్, ప్రాచీనులమతమునందు, స్యాతామ్, అగును, అనఁగా, ఆమువర్ణకముమీఁద వెండియు, మువర్ణక బువర్ణకంబులు ప్రాచీనులమతమున వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ వనమ్ము వనమ్ములు వనంబు, వనంబులు ఇత్యాదులు యిచట సలోపేశ్చ యను వక్ష్యమాణసూత్రమునందలి చకారంబువలన మువర్ణకంబునందలి యుకారంబునకు లోపంబు కాఁగా మిగిలిన మకారంబునకు బమువర్ణకము పరంబగునపుడు సంశ్లేషమును, బువర్ణకంబు పరంబ

గొనక్రదు పూర్ణ బిందువు సగునని చెలుఁగవలయు॥

౩౭॥ సూ॥ సోర్లుగితః ॥ వృ॥ ఇకారాంతాత్ప్రథమైకవచనస్యలు క్స్యాత్॥

టీ॥ ఇతః-ఇకారాంతశబ్దముయొక్క, సోః-ప్రథమైకవచనమునకు లుక్-లోపము, స్యాత్-అగును, అనఁగా, ఇకారాంతశబ్దముల సుప్రత్యయం బునకులోపంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ హరి-మతి,వారి- ఇత్యాదులు॥

౩౮॥ సూ॥ ఉద్బహుత్వే॥ వృ॥ ఇకారాంతస్య బహుత్వే ఉకార స్స్యాత్॥

టీ॥ బహుత్వే-బహువచనముపరమగుచుండఁగా, ఇతః-ఇకారాంత మునకు, ఉత్-ఉకారము,స్యాత్-అగును- అనఁగా,ఇకారాంతశబ్దములకు బహువచనంబుపరంబగునప్పుడు, ఉకారంబు ఆదేశంబుగానగునని తాత్ప ర్యము॥ ఉ॥ హరులు మతులు వారులు, ఇత్యాదులు॥

౩౯॥ సూ॥ సంబుద్ధానాత్॥ వృ॥ ఇకారాంతస్యసంబుద్ధావదాగమో నస్స్యాత్॥

టీ॥ సంబుద్ధా-సంబోధనైకవచనాంతమందు, ఆత్-అదాగమము, న-లేదు, అనఁగా,ఇకారాంతశబ్దములసంబోధన ప్రథమైక వచనాంతము నందు, అదాగమంబులేదని తాత్పర్యము॥ ఉ॥ ఓహరి ఓమతి, ఓవారి- ఇత్యాదులు॥

౪౦॥ సూ॥ ఇతాంఙసఃకిశ్చ॥ వృ॥ ఇకారాంతషష్ఠ్యేకవచనస్య కిక ణాగమస్స్యాత్॥

టీ॥ ఇతాం-ఇకారాంతశబ్దములయొక్క, ఙసః-షష్ఠ్యేకవచన మునకు, కిశ్చ-కిఁరకమును, స్యాతు-అగును అనఁగా ఇకారాంతశబ్ద ముల షష్ఠ్యేకవచనమునకుఁగిన్యర్థకంబాదేశంబుగా నగునని తాత్పర్యము॥ ఉ॥హరికి మతికి ఇత్యాదులు॥

౪౧॥ సూ॥ టాజాదౌనోనస్స్యాతు॥వృ॥ ఇకారాంతస్యతృతీయ్యా దౌపరతోన్యాగమోనస్స్యాతు॥

టీ॥ ఇతః-ఇకారాంతమునకు, టాదౌ-టాదివిభక్తిపరమగుచుం

షంగా నిః- న్యాగమము, నస్యాతు-కలుగదు, అనఁగా, ఇకారాంతశబ్దములనకుఁ దృతీయైకవచనము మొదలగు విభక్తిపరంబగునపుడు న్యాగమంబు లేదని తాత్పర్యము॥ ఉ॥ హరిచేత హరికొఱకు, యిత్యాదులు॥

౪౨॥ సూ॥ ఈదన్తా యిద్వదేవ కృతహ్రస్వాః॥ వృ॥ స్పష్టం॥

టీ॥ కృతహ్రస్వాః-కృత, చేయఁబడిన, హ్రస్వాః-హ్రస్వముగల, ఈదన్తాః-ఈకారాంతములు, యిద్వదేవ యికారాంతములవలెనే, భవన్తి అగుచున్నవి, అనఁగా దీర్ఘానాంహ్రస్వస్స్యాత్తనుపక్ష్యేతూణ సూత్రముచేత హ్రస్వాంతములైన యీకారాంతశబ్దములికారాంతశబ్దములవలెనగునని తాత్పర్యము॥ ఉ ॥ గ్రామణి-గ్రామణులు, నది-నదులు, యిత్యాదులు॥

౪౩॥ సూ॥ వికృతౌక్వచిచ్చలోపో మోర్దీర్ఘశ్చాత ఆదిమస్య భవేతు॥ వృ॥ వికృతౌక్వచిన్మువర్ణకస్య లోపస్తస్మాత్పూర్వాకారస్య దీర్ఘశ్చభవేతు॥

టీ॥ వికృతౌ, ఆంధ్రమందు, క్వచితు, ఒకానొకచోట, మోః, మువర్ణకమునకు, లోపః, లోపము ఆదిమస్య మొదటిదయిన అతః, అకారమునకు, దీర్ఘశ్చ దీర్ఘమును భవేతు అగును, అనఁగానాంధ్రమందొకానొకచోటమువర్ణమునకులోపంబును- ఆమువర్ణముకంటెఁ బూర్వమందున్నయకారంబునకు దీర్ఘంబువచ్చునని తాత్పర్యము॥ ఉ ॥ జొంపములు, జొంపాలు, చందములక్ చందాలక్ ప్రాణమునక్ ప్రాణానక్ యిత్యాదులు॥

౪౪॥ సూ॥ సర్వత్రోదోతోర్వ్వర్భవతిమువతు॥ వృ॥ ఉకారఓకారాంతయోఃప్రథమైకవచనస్యవువర్ణకః ॥ అస్యత్రవుదాగమస్స్యాతు॥

టీ॥ సర్వత్ర, లింగత్రయమందు, ఉదోతో, ఉకారఓకారాంతముల కు, వుః, వువర్ణకము మువతు, మువర్ణకమువలె భవతి, అగుచున్నది, అనఁగా ఉకారౌకారాంతశబ్దములకు వువర్ణకము, మువర్ణకమువలెఁబ్రథమైకవచనమున కాదేశముగా నితరవిభక్తులు పరమగునపుడాగమంబు

గానగునని తాత్పర్యము॥ ఉ॥ గురువు- గురువులు, ధేనువు-ధేనవులు, వస్తువు-వస్తువులు గోవు-గోవులు, యిత్యాదులు॥

౪౫॥ సూ॥ డుజ్మహత్పదానాంవా॥ వృ॥ ఉకారాన్తమహద్వాచకానాం డుజాదేశో వాస్యాత్ ॥ న్యాదీనాముపలక్షణం॥

టీ॥ మహత్పదానామ్-మహచ్ఛబ్దములకు, డుజ్- డుజాదేశము, వా-వికల్పముగా, స్యాత్-అగును, అనఁగాను కారాంతంబులగు మహచ్ఛబ్దంబులకు, డుజ్- వికల్పంబుగానగునని తాత్పర్యము- ఉవర్ణకమున్యాదులకుపలక్షణముగావున డుజ్ వచ్చు పక్షంబున, అకారాంత మహచ్ఛబ్దంబునకువలె రూపంబు॥ ఉ॥ గురుండు- గురులు, గురునిన్-గురులన్, గురునిచేన్-గురువు-గురువులు- ఇత్యాదులు॥

౪౬॥ సూ॥ డుజతౌతునప్లుతస్స్యాత్సంబుద్ధావిత్యూచుఃవిదుః కేచిత్॥
వృ॥ఉకారాన్తానాంసంబుద్ధౌడుజాదేశాదాగమాన స్తః
కింతు ప్లుతస్స్యాత్॥

టీ॥ కేచిత్-కొందఱు, ఉతామ్-ఉకారాంతములకు, సంబుద్ధౌ-సంబుద్ధియందుడుజతౌతు, డుజాదేశాదాగమములయితే, న- లేవు, ప్లుతః- ప్లుతము, స్యాదితి-అగునని, విదుః-ఎఱుఁగుదురు, అనఁగాను కారాంత శబ్దములకు సంబోధనప్రథమైకవచనమందు, ఉవర్ణకమునదాగమంబును లేవు, ప్లుతము వచ్చునని కొందఱుదలంతురని తాత్పర్యము ॥ ఉ ॥ ఓగురూ 3 ఓశంభూ 3 ఇత్యాదులు-జరతారూ 3 మునిశ్రేష్ఠయను భారత ప్రయోగమువలనఁబ్లుతమువచ్చు పక్షంబున ఉ వర్ణకంబునకువలె వువర్ణకంబునకు నిషేధంబని యెఱుఁగునది॥

౪౭॥ సూ॥ దీర్ఘాణాంహ్రస్వస్స్యాత్॥

టీ॥ దీర్ఘాణామ్- దీర్ఘాంతశబ్దములకు, హ్రస్వః- హ్రస్వము, స్యాత్-అగును-అనఁగా నామంబులతుదనుండు దీర్ఘంబులకు హ్రస్వంబగునని తాత్పర్యము॥ ఉ॥ అంబ గౌరి వధువు, యిత్యాదులు॥

౪౮॥ సూ॥ నచదేశ్యపదే॥వృ॥ స్పష్టం॥

టీ॥ దేశ్యపదే- దేశ్యపదమందు, నచ లేదు, అనఁగా దేశ్యపదంబుల

దీర్ఘంబునకు హ్రస్వంబు గలుగదని తాత్పర్యము॥ ఉ॥ నవలా-నేజా-లకోరీ-ఇత్యాదులు॥

౪౯॥ సూ॥ నచైకవర్ణేపి॥వృ॥ స్పష్టం॥

టీ॥ ఏకవర్ణేపి-ఏకాక్షరశబ్దమందును, నచ-లేదు, అనఁగా నేకాచకసంస్కృతశబ్దంబుల దీర్ఘంబునకు, హ్రస్వంబుగలుగదని తాత్పర్యము॥ఉ॥ శ్రీ హ్రీ-జ్యా-మా- ఇత్యాదులు॥

౫౦॥ సూ॥ డాబవిధాత్రాదేరుః॥ వృ॥ విధాతృగణాతిరిక్తరికారాంతస్యడాప్రత్యయస్స్యాత్॥ఙిత్వాదంత్యావయవస్య॥

టీ॥ అవిధాత్రాదేః- విధాత్రాదికానిరు, ఉః- ఋకారాంత శబ్దమునకు, డావ్-డాప్పు, స్యాత్-అగును, అనఁగా విధాత్రాది గణవ్యతిరిక్త బగు ఋకారాంతశబ్దంబునకు డాప్పువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ విధాతృ-సవితృ నేతృ ఇత్యాదులు- విధాత్రాదులు, డావ్ అనుచోట డకార పకారంబులు ఇత్సంజ్ఞగలవిగావునవవిలోపింపఁగా మిగిలినది అకారంబు,ఈప్రత్యయముడిత్తుగావునవంత్యాచ్చునకులోపంబు॥ ఉ॥ పిత-మాత-ధాత-స్వస-ఇత్యాదులు॥

౫౧॥ సూ॥ తస్యచవా॥వృ॥విధాత్రాదిగణస్యతస్యడాబ్వాస్స్యాత్॥

టీ॥ తస్యచ-అవిధాత్రాదికిని,వా-వికల్పముగా, స్యాత్-అగును, అనఁగా విధాత్రాదిగణమునకును డాప్పువికల్పముగానగునని తాత్పర్యము॥ ఉ॥ విధాత-విధాతృఁడు, సవిత-సవితృఁడు-నేత-నేతృఁడు, ఇత్యాదులు- డాప్పు వచ్చిన పిమ్మట దీర్ఘానాం హ్రస్వస్స్యాత్తను సూత్రంబు చేత హ్రస్వంబు గలుగును॥

౫౨॥ సూ॥ తావుభౌరమేశసమౌ॥ వృ॥ డాబడాబంతౌక్రమేణరమేశశబ్దతుల్యౌ స్తః॥

టీ॥ తావుభౌ-ఆ రెండు,రమేశసమౌ-రమా,రమాశబ్దములోడ,ఈశ-ఈశశబ్దములోడ, సమౌ-సమానములు అనఁగా డాబంతంబులు రమాశబ్ద తుల్యంబులు అడాబంతములీశశబ్దతుల్యంబులుగానుండునని తాత్పర్యము - ఉదాహరణంబుమున్నుచెప్పఁబడినవి॥

౫౩॥ సూ॥ క్వచిదమహతోపిడాబ్స్స్యాత్॥వృ॥ క్వచిదమహద్వాచక

స్యాపిడుజాదేశస్స్యాత్॥

టీ॥ క్వచిత్-ఒకానొకచోట, అమహతోపి- అమహచ్ఛబ్దమునకును, డుజ్-డుజాదేశము, స్యాత్ అగును అనఁగాఁగొన్నియెడల నమహచ్ఛబ్దంబులకును డువర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ కర్తృశఁడు-కైరఁడు, జన్నుఁడు, పులియఁడు, వనమొకరుఁడు- ఇత్యాదులు॥

౨౪॥ సూ॥ ఏకాదేరమహతాంచడావున్న॥వృ॥ ఏకాదేరమహతాం చడౌపరతఃఉకారోనస్యాత్॥

టీ॥ ఏకాదేః-ఏకాదికిని,అమహతాంచ-అమహచ్ఛబ్దములకును-డౌ-డువర్ణకముపరమగుచుండఁగా, ఉత్-ఉకారము-న-లేదు,అనఁగా,ఏకాదిగణమునకునమహచ్ఛబ్దంబులకునుడువర్ణకము పరమగునపుడు, ఉకారంబుగలుగదని తాత్పర్యము.ఏకాదికుదాహరణము-ఒకరుండు-అతఁడు-ఇతఁడు, ఎవ్వఁడు-మనుమఁడు-మగఁడు, మిండఁడు-గండఁడు, మల్లఁడు-ఇత్యాదులు, అమహత్తులకుదాహరణము- కర్తృశఁడు-కర్తృశుఁడు- ఇత్యాదులు- క్వచిదమహతోపీత్యాది సూత్రమునందలి డువర్ణకంబుమహతార్యంబుల నుపలక్షకంబగుటంజేసినివర్ణకంబునకువలెనుత్వంబునకుఁ బ్రాప్తియని యెఱుఁగునది.

౨౫॥ సూ॥ స్త్రీత్వబహుత్వేసురాదేరసమాసే॥వృ॥సురాదేఃస్త్రీత్వబహుత్వేస్యాతామసమాసే॥

టీ॥ సురాదేః-సురాదిశబ్దమునకు, స్త్రీత్వబహుత్వే- స్త్రీత్వబహుత్వములు, స్యాతామ్ అగును-అసమాసేసమాసమందుఁగలుగవు,అనఁగాసురాదిగణమునకు సమాసము లేనపుడు స్త్రీత్వబహుత్వములు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ సురలు-అసుర, యోధ-శుంఠ,ఇత్యాదులు-సమాసమందు- భూసురుఁడు, ఇత్యాది-ఇచట బహుత్వనియమము సుర శబ్దంబునకేయనిగ్రహింపవలయు॥

౨౬॥ సూ॥ లుక్స్యాద్వేతుశాదేర్మోః॥ వృ॥ తుశాదిగణేమువర్ణకస్య లుక్స్యాత్॥

తుశాదేః-తుశాదిగణముయొక్క, మోః - మువర్ణకమునకు, లుక్-లోపము-భవేత్-అగును,అనఁగాగుశాదిశబ్దంబుల మువర్ణకంబునకు లోపం

బుగలుగునని తాత్పర్యము॥ ఉ॥ కుశ-దర్భ-హంస-భర్తృను, చరిత్ర, అక్షతలు-ఇత్యాదులు॥

౪౭॥ సూ॥ షష్ఠీవిశేషణానాం ప్రథమా స్యాత్॥

టీ॥ షష్ఠీవిశేషణానామ్-షష్ఠీ-షష్ఠ్యంతములయొక్క, విశేషణానామ్-విశేషణములకు, ప్రథమా-ప్రథమావిభక్తి-స్యాత్-అగును, అనఁగా షష్ఠ్యంత విశేషణంబులకుఁ బ్రథమావిభక్తివచ్చునని తాత్పర్యము॥ ఉ॥ అనఘచరితుఁడు రఘునందనునకుఁ బ్రణామ-ఇత్యాది-సర్వనామశబ్దంబులయందును- విశేష్యపదంబులయందును, పూర్వప్రయుక్తంబగు దానికిం బ్రథమా విభక్తివచ్చును॥ ఉ॥ నాతులు నూఱిటికంబె-పడఁతులందఱుఁగనఁగాని, అందఱు పడఁతులఁజూచె నిత్యాదులు॥

౪౮॥ సూ॥ వ్యవహితాశ్చ సర్వే స్యుః॥ వృ॥ విశేషణ విశేష్యవాచకయోః పదాంతరవ్యవధానమపి॥

టీ॥ సర్వే సమస్తశబ్దములు, వ్యవహితాశ్చ- వ్యవధానముగలవిగా, స్యుః-అగును-అనఁగా విశేషణవిశేష్యంబు లితరశబ్దంబులచేత వ్యవధానముగలవియు నగునని తాత్పర్యము. చకారంబు నన్వాచయార్థము॥ ఉ॥ రాముఁ దలఁచెదను గుణాధికాము సైన్యము-రాము నభిరాము సద్గుణధాముఁ దలఁతు-ఇత్యాదులు॥

౪౯॥ సూ॥ వికృతౌ చ స్త్రీలిఙ్గక సర్వనామధేయాస్స్యుః॥ వృ॥ వికృతౌ స్త్రీలింగవిశేషణాః స్త్రీలింగకాన్యేవ॥

టీ॥ వికృతౌచ-ఆంధ్రమందును, స్త్రీలిఙ్గాః-స్త్రీలిఙ్గశబ్దంబులు, స్త్రీలిఙ్గకసర్వనామధేయాః-స్త్రీలిఙ్గక-స్త్రీలింగముగల, సర్వనామధేయాః సమస్తవిశేషణములుగలవిగా-స్యుః, అగును, అనఁగాఁ దెనుఁగునందును స్త్రీలింగవిశేషణంబులు స్త్రీలింగముగలవిగా నేయగునని తాత్పర్యము॥ ఉ॥ సీత భక్తవత్సల-పాలమున్నెటివాఁడు పద్మహస్త-ఇత్యాదులు॥

౫౦॥ సూ॥ ఉభయవిధమనుహతీనామ్॥ వృ॥ అప్రాణివాచకస్త్రీలింగవిశేషణానాముభయధాపి।

టీ॥ అనుహతీనామ్-అప్రాణివాచకస్త్రీలింగములకు, ఉభయవిధమ్-

రెండువిధములుగలదిగా, స్యాత్-అగును, అనఁగా అప్రాణివాచక స్త్రీలింగ విశేషణము స్త్రీలింగము గలదియును స్త్రీలింగము లేనిదియు నగునని తాత్పర్యము॥ ఉ॥ శరచ్చంద్రిక మనోహరము- మనోహర, యిత్యాది॥

౬౧॥ సూ॥ నియతస్త్రీప్రత్యయస్తుసర్వాసామ్॥వృ॥ సర్వాసాంస్త్రీ లింగవిశేషణానాంటాప్ జీజాదయోనియతాః॥

టీ॥ సర్వాసామ్- సమస్తస్త్రీలింగశబ్దములకు, స్త్రీప్రత్యయస్తు-స్త్రీ ప్రత్యయమైతే- నియతః-నియతము, అనఁగాసమస్తములయిన స్త్రీలింగశబ్ద ములకు, టాప్-జీప్- మొదలయిన స్త్రీప్రత్యయములు నియతములని తాత్ప ర్యము॥ ఉ॥ రామకృపసంతాపహారిణి- సీతసర్వాభీష్టప్రదాత్రి, పుడమిచెలి కూఁతుసేసర్వభువనజనని, ఇత్యాదులు-కంధరము, భిక్షము, విధము ఇత్యా దిలింగవ్యత్యయంబులుంగలవు॥

౬౨॥సూ॥ ఇతరత్రచద్వితీయాతస్యాఃప్రథమాచజడపదానాంస్యాత్॥ జడవాచకానాంద్వితీయేతరవిభక్త్యర్థేద్వితీయా॥ ద్వితీయాయాఃప్రథమాచస్యాత్॥

టీ॥ జడపదానామ్- అచేతనవాచకపదములకు, ఇతరత్ర ద్వితీయేత రవిభక్త్యర్థమందు, ద్వితీయా ద్వితీయావిభక్తియు, తస్యాః- ఆద్వితీయావి భక్తికి- ప్రథమాచ-ప్రథమావిభక్తియు, స్యాత్-అగును, అనఁగా అచేతన వాచకశబ్దములకు నితరవిభక్త్యర్థమందు, ద్వితీయా విభక్తియు, నాద్వితీ యార్థమందుఁ బ్రథమా విభక్తియు, వికల్పముగా వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ హేతివరులనటికి హేతిచేతనరుల నటికిద్వారక నున్నవాఁడు, ద్వారక యందున్నవాఁడు, రథమెక్కెను, రథమునెక్కెను, యిత్యాదులు॥

౬౩॥ సూ॥ స్తోవావోరైనావోః॥వృ॥ రైశబ్దనౌశబ్దయోరంతిమవర్ణస్యఓఆవాదేశౌక్రమేణస్తః॥

టీ॥ రైనావోః- రైశబ్దనౌశబ్దముల యంత్యవర్ణములకు, ఓవా వో- ఓ-ఆవ, అనునవి, స్తః- అగుచున్నవి, అనఁగా రైశబ్దనౌశబ్దములకు, ఓ,ఆవ- అనునవిక్రమముగానంతాదేశంబులగునని తాత్పర్యము॥ ఉ॥ రోయిని-రో ప్పడని, నావఁజూచె, నావనెక్కె- యిత్యాదులు॥

౬౪॥ సూ॥ స్త్రీవద్గ్లౌః॥ వృ॥ గ్లౌశబ్దస్త్రీలింగవద్భవేత్॥

టీ॥ గ్లౌః-గ్లౌశబ్దము, స్త్రీవత్ స్త్రీలింగమువలె, స్యాత్ - అగును, అనఁగా గ్లౌశబ్దము స్త్రీలింగమువలె అనుతాం స్త్రియామిత్యాదివక్ష్యమాణ సూత్రముచేత నులోపంబును బొందునని తాత్పర్యము॥ ఉ॥ గ్లాయుడయుం జై ఇత్యాదులు॥

౬౫॥ సూ॥ భూదివోస్తుజౌయ త్తత్॥ వృ॥ భూదివ్శబ్దయోఃప్రకృతౌ సప్తమ్యేకవచనేయద్రూపంతదేవవికృతావపి॥

టీ॥ భూదివోస్తు-భూశబ్దదివ్శబ్దములకైతె, జౌ-సప్తమ్యేకవచనమందు, యత్-ఏరూపముగలదో, తత్-ఆరూపము, స్యాత్ - అగును అనఁగా భూశబ్దదివ్శబ్దములకు సంస్కృతసప్తమ్యేకవచనమందెద్ది రూపంబుగలదో యదియె తెనుఁగునందుఁ బ్రాతిపదికంబగునని తాత్పర్యము॥ ఉ॥ భువిదివినీవ లనఁ బొడమెఁబురుషవతంస, ఇత్యాది. వృచ్ఛబ్దంబునకు, వృదియని రూపంబుగలదు॥

౬౬॥ సూ॥ వాయిరవుర్వక్రతమౌః॥ వృ॥ ఐకారౌకారయోరయిఅవు ఇత్యాదేశౌక్రమేణ స్తః॥

టీ॥ వక్రతమౌ-ఐకారౌకారములు, అయిః అయియని, అవుః-అవు అని వా వికల్పముగా స్యాతామ్ అగును అనఁగా నైకారమునకు అయి అనియు ఔకారమునకు అవు అనియును నాదేశంబులు వికల్పముగానగునని తాత్పర్యము॥ ఉ॥ చెలువయి- చెలువై - అవురా, ఔరా యిత్యాదులు॥

౬౭॥ సూ॥ ఉర్ద్వన్ద్వేరః॥ వృ॥ ద్వంద్వసమాసెపూర్వపదఋకారస్య రేఫస్స్యాత్॥

టీ॥ ద్వన్ద్వే-ద్వంద్వ, సమాసమందు॥ ఉః॥ ఋకారమునకు, రః-రేఫము స్యాత్- అగును అనఁగా ద్వంద్వసమాసమందుఁ బూర్వపదమందున్న ఋకారంబునకు రేఫమాదేశంబుగానగునని తాత్పర్యము॥ ఉ॥ మాత్రపితృ బుద్ధి సంభోగిపుత్రిఁగొలుతు ఇత్యాది. ఇచటను త్తరసూత్రంబునందలిక్వచిత్తనునది యుపకర్షింపఁ బడుచున్నది గావుననీకావ్యంబువైకల్పికము॥

౬౮॥ సూ॥ క్వచిద్గకారోవః॥ వృ॥ క్వచిద్గస్యవస్స్యాత్॥

టీ॥ క్వచిత్-ఒకానొకచోట, గకారః-గకారము, వః, వకారము స్యాత్ అగుననఁగా నాంధ్రమందొకానొకచోట గకారంబునకు వకార మాదేశంబుగా నగునని తాత్పర్యము॥ ఉ ॥ ప్రోగు ప్రోవు ఈగి ఈవి తో గ తోవ, ఇత్యాదులు క్వచిత్తనుటవలన రేగు, వాఁగు, బాగు, ఇత్యా దులయందును పదాదిగతమునకును ద్విరుక్తంబునకును, లేదు॥

౬౯॥ సూ॥ స్వన్తాన్నామ్నశ్శబ్దోఁర్బహువచనే॥ వృ॥ నువర్ణాంతా త్ప్రాతిపదికాద్బహువచనే పరేనువర్ణస్య శుకాదేశ స్స్యాత్॥ శిత్వాద్బిందుపూర్వః॥

టీ॥ స్వన్తాత్, నువర్ణాంతమైన, నామ్నః; ప్రాతిపదికముకంటె, బ హువచనే, బహువచనము పరమగుచుండఁగా, నోః, నువర్ణమునకు, శుజ్, శుకాదేశము, స్యాత్, అగుననఁగాఁ గొన్నియెడల నువర్ణాంత శ బ్దములకు బహువచనము పరమగునప్డు నువర్ణంబునకుఁ గుబాదేశం బు గలుగునని తాత్పర్యము జకారంబిత్తుగాఁగన బిందుపూర్వకత్వంబు॥ఉ॥ కోలను కోలఁకులు కొలను కొలఁకులు వలను వలఁకులు ప్రాగు, ప్రాఁ కులు ఇత్యాదులు కొన్నిశబ్దంబులకు గుబాదేశంబగు॥ ఉ ॥ గోను గోఁ గులు, రేను, రేఁగులు ఈయాదేశంబు సమాసమందును గలదు॥ ఉ॥ గోఁ గునార రేఁగుచెట్టు, ఇత్యాదులు॥

౭౦॥ సూ॥ కుత్రచిన్నులోపశ్చ॥వృ॥ స్పష్టం॥

టీ॥ కుత్రచిత్ ఒకానొకచోట, నులోపశ్చ, నువర్ణలోపమును, స్యాత్, అగుననఁగాఁగొన్నియెడల నువర్ణాంత శబ్దములకు బహువచనము పరమగునపుడు నువర్ణమునకు లోపంబునువచ్చునని తాత్పర్యము ॥ ఉ॥ చేను, చేలు, పేను పేలు మీను మీలు ఇత్యాదులు ఇట్లు వేయి వేలు రేయి రేలు ఇత్యాదులుం గలవు కుత్రచిత్తనుటవలన మేను మేనులు కొ ను కొనులు వీను వీనులు ఇత్యాదులయందు నులోపంబులేదు॥

౭౧॥ సూ॥ సలల్యోర్బిందుయుతోడుత్వాలులయోః॥వృ॥ లకారసహి తలువర్ణస్యలులవర్ణకయోఃపరయోర్బిందుయుతడుత్వ ర్ణకోవాస్యాత్॥

టీ॥ సలళోః, లకారముతోఁగూడిన ఌవర్ణమునకు, ఌౡయోః, ఌౡవర్ణములు పరములగుచుండఁగా బిందుయుతః బిందువుతోఁగూడిన, డుః డువర్ణకము వా వికల్పముగా స్యాత్ అగుననఁగా లకార సహితమైన ఌకారంబునకు ఌౡవర్ణకంబులు పరములగునపుడు పూర్ణబిందువుతోఁ గూడిన డువర్ణకంబు వికల్పంబుగా నాదేశంబగునని తాత్పర్యము॥ ఉ॥ విల్లు, విండులు ముల్లు ముండులు పల్లు పండులు విండుల ముండుల పండుల విల్లులు ముల్లులు ఇత్యాదులు ఈ యాదేశంబు రెల్లు కల్లు ఇత్యాద్యనాపవిభక్తికాంతంబులకుఁ గలుగదు॥

౭౨॥ సూ॥ ఉల్లుగపితయోః పరతః॥ వృ॥ ఌౡవర్ణకయోః పరయోర్డువర్ణకసంబంధ్యుకారలోపోపిస్స్యాత్॥

టీ॥ తయోః ఌౡవర్ణకములు పరతః పరములగుచుండఁగా, ఉల్లుగపి, ఉకారలోపమును, స్యాత్, అగుననఁగా నా ఌౡవర్ణకములు పరంబులగునపుడు డువర్ణక సంబంధి యుకారమునకు లోపంబు వికల్పంబుగా నగునని తాత్పర్యము॥ ఉ॥ విండ్లు, విండ్ల, ముండ్ల పండ్లు పండ్ల యిత్యాదులు॥

౭౩॥ సూ॥ నిత్యందారాజేశ్చస్యాల్లోర్లులయోరురౌ చతత్ర స్తః॥ వృ॥ అల్వాదేర్లువర్ణస్య ఌౡయోః పరయోర్బిందుయుతడువర్ణకఉకారలోపశ్చనిత్యంస్యాత్॥ అల్వాదౌ ఌౡవర్ణకయోః రురవర్ణకౌ స్తః॥

టీ॥ దారాజేః, అలుశబ్దము మొదలయిన దానియొక్క, లోః, ఌవర్ణమునకు, ఌౡయోః, ఌౡవర్ణకములు పరములగుచుండఁగా, బిన్దుయుతః, బిందువుతోఁగూడిన, డుః, డువర్ణకమును ఉల్లుగపి ఉకారలోపమును, నిత్యమ్ నిత్యముగా స్యాత్ అగును తత్ర ఆయాలుశబ్దము మొదలయిన దాని యందుండెడు ఌౡయోః ఌౡవర్ణకములకు రురౌ చ, రురవర్ణకములును స్తః అగుచున్నవి యనఁగా ఆల్వాదిశబ్దంబుల ఌవర్ణంబునకు ఌౡవర్ణకంబులు పరంబులగునప్పుడు బిందు సహితంబగు డువర్ణకంబు నాడువర్ణకమందలి యుకారంబునకు లోపంబును ఆయాల్వాది శబ్దము మొక్క.

లులవర్ణకంబులకుఁ గ్రమముగా రురవర్ణకములున, నిత్యముగా నగునని తాత్పర్యము॥ ఉ॥ ఆలు ఆండ్రు ఆండ్ర జవరాలు జవరాండ్రు జవరాండ్ర. కోడలు కోడండ్రు కోడండ్ర చెల్లెలు చెల్లెండ్రు చెల్లెండ్ర ఇత్యాదులు

౭౪॥ సూ॥ రోలః॥ వృ॥ రేఫస్యలకారస్స్యాత్॥ ఉత్తరసూత్రేణో కారస్యలోపె రేఫస్యాలఘులకారస్స్యాదిత్యర్థః॥

టీ॥ రః- రేఫమునకు, లః-లకారము, స్యాత్-అగును, అనఁగా డలటాముదితాంతస్యచవాలుక్ అను నుత్తర సూత్రంబుచేత, ఏఱు గోరు, ఇత్యాది శబ్దంబుల చరవర్ణమందున్న యుకారంబునకు లోపంబువచ్చిన పక్షమందా రేఫమునకలఘు లకారంబాదేశంబగునని తాత్పర్యము। ఉ॥ ఏఱు-ఏళ్లు-గోరు, గోళ్లు. ఇత్యాదులు-రేఫలకారంబులకును, లకారడకారంబులకు భేదంబుగాపున వానికి నీసూత్రంబు చేత నేయలఘులకారాదేశము॥ ఉ॥ త్రాడు-త్రాళ్లు, తడి-తళ్లు పాలు పాళ్లు అంబలి అంబళ్లు ఇత్యాదులు॥

౭౫॥ సూ॥ డలటాముదితాంతస్యచవాలుక్॥ వృ॥ డకారాదిసంబన్ధ్యుకారైన్నారయోః రేఫ సంబన్ధ్యుకారస్యచలోపోవా స్యాత్॥

టీ॥ డలటామ్-డకార లకార టకారములయొక్క, ఉదితామ్-ఉకారేకారములకు, తస్యచ-ఆ రేఫసంబంధియైన యుకారమునకు,లుక్-లోపము, వా- వికల్పముగా, స్యాత్-అగును, అనఁగా డకారలకారటకారముల యుకారేకారంబులకును రేఫసంబంధియగు నుకారంబునకును లులవర్ణకంబులు పరంబులగునపుడు లోపము వికల్పముగానగునని తాత్పర్యము॥ ఉ॥ త్రాడు త్రాళ్లు త్రాడులు తడి తళ్లు తడులు చాలు చాళ్లు చాలులు అంబలి అంబళ్లు అంబళులు చెట్టు చెట్లు చెట్టులు జెట్టి జెట్లు జెట్టులు ఇత్యాదులు॥

౭౬॥ సూ॥ సలోలోశ్చ॥ వృ॥ లకారసహితలువర్ణస్సలుగ్వాస్యాత్॥

టీ॥ సలః- లకారముతోఁగూడిన, లోశ్చ- లువర్ణమునకును, లుక్-లోపము, వా-వికల్పముగా, స్యాత్-అగును, అనఁగా లకారసహితలువర్ణకంబునకు లోపంబువికల్పంబుగానగునని తాత్పర్యము॥ ఉ॥ కంచెళ్లేసి-కంచెళ్లువేసి, అంబళ్లాంచి అంబళ్లుగాంచి ఇత్యాదులు॥

౩౭॥ సూ॥ ఔపవిభక్తికలినామిల్లుగ్బహుళంస్తత్రైవడుశ్చస్యాత్ ॥
ఔపవిభక్తికకవర్గ్యస్యలులయోః పరయోఃరితోలోపశ్చబహుళంస్యాత్॥

టీ॥ ఔపవిభక్తికలినాం ఔపవిభక్తికలివర్ణములకు, ఇల్లుక్-ఇకారలోపమును, తత్రైవ- అప్రకారముగానే, డుశ్చ-డువర్ణకమును, బహుళమ్-బహుళముగా, స్యాత్- అగును, అనఁగా ఔపవిభక్తికయోగ్యము లైన లివర్ణములకు లువర్ణకములు పరములగు నప్పుడికారంబునకు లోపంబును బూర్ణబిందు సహితంబైన డువర్ణకంబును బహుళముగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రోకలి రోకండ్లు అటకలి అటకండ్లు గొడలి గొడండ్లు- ఇత్యాదులు బహుళగ్రహణముచేత పెండలి పెండెండ్లు అని యౌపవిభక్తికములకునువచ్చు॥

౩౮॥ సూ॥ అపిసంయుక్తసమాప్తోభూయోన్తేలుః ప్రదృశ్యతేనామ్నామ్॥వృ॥ప్రాతిపదికాంతేలువర్ణకస్సంయుక్తస్సన్ సమాప్తోపిప్రదృశ్యతే॥

టీ॥ నామ్నామ్-ప్రాతిపదికములయొక్క, అన్తే- అంతమందు, లుః-లువర్ణకము-సంయుక్తసమాప్తోపి - సంయుక్తముగా ముగిసినదైనను భూయః-మఱియు,ప్రదృశ్యతే కానఁబడుచున్నది, అనఁగా నామంబులకడపటను న్నసంయుక్తంబైనముగిసినదైనను లువర్ణకంబుమరలఁ గానంబడుచున్నదని తాత్పర్యము॥ ఉ॥ మొసళ్లులు నెమళ్లులు- ముళ్లులు, నీళ్లులు ఇత్యాదులు. ప్రదృశ్యతే అనుటవలన నీప్రయోగము ప్రసిద్ధంబను శంకవలదని భావము సమాప్తవర్ణకాః కేచిద్దైర్ఘ్యే పురపిస్తు తాః అనుటవలన కొడంగులయందు కలిసికొలుతనము ఇత్యాదులు॥

౩౯॥ సూ॥ కేషాంచిదుదన్తానాంనేతివిభక్తానోలుక్స్యాత్॥ వృ॥ కేషాంచిదుకారాంతశబ్దానాంన్నఇతి సప్తమీవిభక్తౌ నోలుక్స్యాత్॥

టీ॥ కేషాంచిత్-కొన్నియగుచుయున, ఉదన్తానామ్- ఉకారాంతశబ్దములకు, నేతివిభక్తౌ-నఅనువిభక్తిపరముగుచుండఁగా, ఉనః-ఉన్ అనుదానికి-లుక్

లోపము, స్యాత్ అగును, అనఁగానుకారాంతంబులగు కొన్నిశబ్దంబులకు న అనుసప్తమీవిభక్తిపరముగునప్పుడు నాదూంతమందున్న యుకారంబునకును లోపంబుగలుగునని తాత్పర్యము॥ ఉ। చోటు-న-చోట, మీఁదు,న-మీఁద. ఊరు-న-ఊర- క్రింద, న- క్రింద, ఇత్యాదులు శేషాంచిత్తనుట వలన ఇకారరూపౌపవిభక్తిపంతంబులకు వచ్చుఁగాని కొండున వైళ్లున వీథున నిత్యాదులందు రాదు॥ .

౮౦॥ సూ॥ ఔపవిభక్తికనామ్నామత్వఁస్యాత్సప్తమీ తృతీయార్థే॥ వృ॥ ఔపవిభక్తికా తత్ప్రాతిపదికానాంసప్తమ్యర్థేతృతీయార్థేచాత్వంస్యాత్॥

టీ॥ ఔపవిభక్తికనామ్నామ్ ఔపవిభక్తిక, ఔపవిభక్తికాంతము లైన, నామ్నామ్ - ప్రాతిపదికములకు సప్తమీ తృతీయార్థే సప్తమీ సప్తమ్యర్థమందు, తృతీయార్థే-తృతీయార్థమందును, అత్వమ్- అత్వము,స్యాత్-అగును, అనఁగానౌపవిభక్తికాంతంబులగు నామంబులకు, సప్తమ్యర్థతృతీయార్థములయందత్వంబువచ్చునని తాత్పర్యము॥ఉ॥ మింటఁ-పంటఁ-కంటఁ వింటఁ-నీటఁ-చేతఁ, ఇత్యాదులు॥

౮౧॥ సూ॥ అనుతాంస్త్రియాం సమానాం సర్వస్యస్త్రీసమస్యచసులోపః॥ వృ॥ ఉకారాంతభిన్నానాం సంస్కృతసమానాం స్త్రీలింగశబ్దానాం స్త్రీలింగ సమస్య సర్వస్యచసులోపస్స్యాత్॥

టీ॥ అనుతామ్-ఉకారాంతములుగాని, సమానామ్-తత్సమములైన స్త్రియామ్-స్త్రీలింగశబ్దములకును, సర్వస్య- సమస్తమైన, స్త్రీసమస్యచ-స్త్రీసమమునకు, సులోపః-సుప్రత్యయలోపము, స్యాత్-అగును,అనఁగానుకారాంతవ్యతిరిక్తంబులును సంస్కృతప్రాకృత తత్సమంబులునగు స్త్రీలింగ శబ్దంబులకును- స్త్రీసమంబులైన సమస్తదేశ్య శబ్దంబులకును సులోపంబుగలుగునని తాత్పర్యము॥ ఉ॥ అంబరమ-గౌరి-వాణి-జడ-రాణి,లచ్చి-గోడ మేడ బావి- మోవి లోను ఇత్యాదులు॥

౮౨॥ సూ॥ ఏకన్తతాచనామ్నామస్యపరస్యామియాన్తానామ్॥ వృ॥

ఇయాంత ప్రాతిపదికానాం వికల్పే నైదంత తాచ కారాది లోపోవాస్యాత్॥

టీ॥ ఇయాన్తానామ్-ఇయాంతములైన, నామ్నామ్ ప్రాతిపదికముల కు, అన్యతరస్యామ్-వికల్పముగా, ఏదన్తతాచ-ఏకారాంతత్వమును, స్యాత్- అగును, అనఁగా ఇయాంతంబులగు శబ్దంబుల ఇయ అనుదానికి ఏకారాదేశంబును, చకారమువలనని కారంబునకు లోపంబును వికల్పముగాన గునని తాత్పర్యము॥ ఉ॥ విడియము- విడెము-విడ్యము- ముత్తియను ముత్తెము ముత్యము కడియము కడెము కడ్యము మిరియము, మిరెము మిర్యము కన్నియ-కన్నె కన్న్య-వన్నియ-వన్నె వన్న్య - ఇత్యాదులు చకారమువలన ముద్దియ సంధియును తలియ, ఇత్యాదులయందీ కార్యంబుగలుగదు॥

౬౩॥ సూ॥ వికృతౌ సర్వే శబ్దాః క్లీబసమాః స్త్రీ సమాశ్చనాన్యేస్యుః॥

వృ॥ వికృతౌ సర్వేశబ్దాః స్త్రీసమాః క్లీబసమాశ్చ నాన్యథా॥

టీ॥ వికృతౌ- ఆంధ్రమందు, సర్వే-సమస్తములగున, శబ్దాః-శబ్దములు, క్లీబసమాః-నపుంసకసమములు, స్త్రీసమాశ్చ-స్త్రీసమములునుగా, స్యుః- అగును, అన్యే-ఇతరములు, నస్యుః-కలుగవు, అనఁగా దేశ్యభాషయందన్ని శబ్దంబులు నపుంసకలింగసమములును స్త్రీలింగ సమములునుగానుండును పుంలింగసమములులేవు తద్భవమందు చందరుఁడిత్యాది పుంసమంబులును గలవని తాత్పర్యము వికృతి పుంసంబులే కాదిగణంబులఁ జేరినవని యెఱుఁగునది॥

౬౪॥ సూ॥ క్లీబసమాఅమహద్వత్॥ వృ॥ క్లీబసమాశ్శబ్దాఅమహద్వాచకావత్స్యుః॥

టీ॥ క్లీబసమాః-నపుంసకసమములు, అమహద్వత్- అమహచ్ఛబ్దంబులవలె, స్యుః-అగును, అనఁగా నపుంసకసమములగు దేశ్యశబ్దంబులు నపుంసకత్వము శబ్దంబులవలె మువర్ణాంతంబులుగా నుండునని తాత్పర్యము॥ ఉ॥ అందము చందము గట్టము పల్లము ఇత్యాదులు॥

౬౫॥ సూ॥ స్త్రీవత్స్యుః స్త్రీసమాః॥ వృ॥ స్త్రీలింగసమాదేశ్యాః స్త్రీలింగవత్॥

టీ॥ స్త్రీసమాః స్త్రీసమములు, స్త్రీవత్ - స్త్రీలింగములవలె, స్యుః-అగును అనఁగా స్త్రీసమంబులగు దేశ్యశబ్దంబులు, తత్సమ స్త్రీలింగసమములుగా నగునని తాత్పర్యము॥ ఉ॥ గోడ మేడ తావి - బావి మోవి మూపు- దాపు- నేల,నవలా-ఇత్యాదులు॥

౮౬॥ సూ॥ సమాస్తుసమాః॥వృ॥ తత్సమాశ్శబ్దాః ప్రకృత్యాసమాః॥

టీ॥ సమాస్తు-తత్సమములయితే, సమాః - సమానలింగములుగలవిగా-స్యుః-అగును అనఁగాదత్సమశబ్దంబులు ప్రకృతితోటిసమానమయినలింగముగలవిగానుండునని తాత్పర్యము॥ ఉ॥ రాముఁడు-సీత-రఘుకులము, జముఁడు-జజకారము, ఇత్యాదులు॥

౮౭॥ సూ॥ ఇతి శ్రీసకల భాషావాగను శాసన నన్నయ భట్టవిరచి
తాన్ధ్రశబ్దచిన్తామణౌతృతీయోజన్తపరిచ్ఛేదః॥

టీ॥ శ్రీసకల భాషావాగనుశాసనుఁడగు నన్నయ భట్టారకునిచేత-విరచింపఁబడినయాంధ్రశబ్దచిన్తామణి యందు మూఁడవదియైన.

యజంతపరిచ్ఛేదము.

ముగిసెను.



హలంతపరిచ్ఛేదము.

౧॥ సూ॥ ప్రథమైకవచనతుల్యాం సర్వత్రహలన్తముగుణవత్ప్రభృతి ॥

వృ ॥ గుణవదాదివ్యతిరిక్తహలంతశబ్దస్సర్వత్ర సంస్కృత ప్రథమైకవచన తుల్యోభవతి॥

టీ॥ సర్వత్ర-అంతట-అగుణవత్ప్రభృతి, గుణవదాదివ్యతిరిక్తమైన హలన్తమ్-హలంతశబ్దము, ప్రథమైకవచనతుల్యమ్-ప్రథమైకవచన,సంస్కృతప్రథమైకవచనముతోడ, తుల్యమ్- సమానము భవేత్-అగును, అనఁగా సంస్కృత ప్రథమైకవచనము తెనుఁగునందే శబ్దములకుఁ బ్రాతిపదికంబగుచున్నదో అట్టిహలంతశబ్దంబులగుణవద్గణమని తాత్పర్యము ॥ ఉ॥ కకువ్-దిక్ దృక్ ఉపానత్ ఇత్యాదులు॥

౨॥సూ॥ గుణవద్గణోద్వితీయైకవచనతుల్యోభవేద్వికృతౌ॥వృ॥స్పష్టం॥

టీ॥ వికృతౌ-ఆంధ్రమందు, గుణవద్గణః-గుణవద్గణము, ద్వితీయైకవచనతుల్యః-ద్వితీయైకవచన సంస్కృతద్వితీయైకవచనముతోడ, తుల్యః- సమానము, భవేత్-అగును, అనఁగాసంస్కృతద్వితీయైకవచనము తెనుఁగునందేశబ్దములకుఁ బ్రాతిపదికంబగుచున్నదో అట్టిహలంతశబ్దములు గుణవద్గణమని తాత్పర్యము॥ ఉ॥ గుణవంతమ్-సుహృదమ్- వేదవిదమ్-ఋత్విజమ్-విద్వాంసమ్-అనడ్వాహమ్-శ్వానమ్ పురమ్ ఇత్యాదులు॥

౩॥ సూ॥ ద్విత్వోత్వేసర్వహలాంహ్రస్వాత్॥ వృ॥ హ్రస్వాత్పరేషాం గుణవద్గణవ్యతిరిక్తానాంసర్వహలాంద్విత్వోత్వేస్తః॥

టీ॥ హ్రస్వాత్-హ్రస్వముకంటెఁబరములయిన-సర్వహలామ్- సమస్తహల్లులకు, ద్విత్వోత్వే-ద్విత్వోత్వములు, అగుచున్నవి,అనఁగాగుణవద్గణవ్యతిరిక్త సంబంధులై హ్రస్వంబు కంటెఁ బరంబులైన హల్లులకెల్ల ద్విత్వోత్వంబులు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ కకుప్పు,దిక్కు, దృక్కు,ఉపానత్తు ఇత్యాదులు-వీనికిసులోపంబునీఁదఁ జెప్పఁబడు॥

౪॥ సూ॥ ద్విత్వంతు దీర్ఘతో బహుళమ్॥ వృ॥ దీర్ఘాత్పరేషాం హలాం ద్విత్వం వా స్యాత్॥

టీ॥ దీర్ఘతః- దీర్ఘముకంటెం బరములైన హల్లులకు, ద్విత్వంతు- ద్విత్వమైతే, బహుళమ్-వికల్పముగా, స్యాత్-అగును, అనంగా దీర్ఘంబుకంటెం బరంబులైన హల్లులకు ద్విత్వంబు వికల్పంబుగాను త్వంబు నిత్యంబుగా వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ వాకు వాక్కు ఇత్యాదులు॥

౫॥ సూ॥ అగుణవతాం సర్వహలాం సోర్లోపః॥ వృ॥ స్పష్టం॥

టీ॥ అగుణవతామ్- గుణవద్గణవ్యతిరిక్తములైన సర్వహలామ్- సమస్తహలంతశబ్దములయొక్క- సోః-సుప్రత్యయంబునకు, లోపః-లోపము, స్యాత్- అగుననగా గుణవద్గణవ్యతిరిక్తంబులైన హలంతశబ్దముల ప్రథమైకవచనంబునకు లోపంబు వచ్చునని తాత్పర్యము॥

౬॥ సూ॥ గుణవతాం తుమ్ముప్రాగ్వత్॥ వృ॥ గుణవద్గణానాం మస్వామహచ్ఛబ్దవచ్చకారాత్సర్వేషు మహతో ముపర్ణకశ్చ భవతి॥ అన్యేషాం చ వాలుగంతస్యేతి సుస్యలోపః॥

టీ॥ గుణవతామ్-గుణవద్గణశబ్దములకు, తుముమ్-తుముముపర్ణకములు-ప్రాగ్వత్-మునుపటివలె- స్తః- అగుచున్నవి, అనంగా గుణవద్గణశబ్దంబులకు మునుపటివలె మహచ్ఛబ్దంబులకు తుపర్ణకంబును అమహచ్ఛబ్దంబులకు ముపర్ణకంబును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ గుణవంతుండు-సుహృదుండు, వేదవిదుండు, బుద్ధిమంతుండు-విద్వాంసుండు, అనడ్వాహము, శ్వానము పురము ఇత్యాదులు, ఇచట అన్యేషాం చ వాలుగంతస్య అనువత్యమాణసూత్రముచేత సకారంబునకు లోపంబు గలుగుచున్నదని యెఱుంగునది॥

౭॥ సూ॥ ఆత్మనఇనన్తానాం డా వా॥ వృ॥ ఆత్మన్ శబ్దస్య ఇనన్ప్రత్యయాంతస్య చ డా ప్రత్యయో వా స్యాత్॥ అయం ప్రథమైకవచనస్యాదేశః ఇతరవిభక్తిష్వాగమః డకారస్యేత్వాత్తత్స్యలోపః ఇతి లోపః ప్రత్యయస్థితి త్వాట్టిలోపశ్చ దీర్ఘాణాం హ్రస్వస్యాదితి హ్రస్వః॥

టీ॥ ఆత్మనః ఆత్మన్ శబ్దమునకు, ఇనన్తానామ్- ఇనన్నంతములకు,

డా-డాప్రత్యయము, వా-వికల్పముగా, స్యాత్- అగుననఁగా ఆత్మన్శబ్దం బునకును ఇమనిచ్ప్రత్యయాంతశబ్దంబులకును డాప్రత్యయంబు వికల్పంబు గావచ్చునని తాత్పర్యము, ఈ ప్రత్యయము మువర్ణకమువలెఁ బ్రథమైక వచనమునకాదేశంబుగా నితరవిభక్తుల యందాగమంబుగావచ్చును, డకా రంబిత్తుగావున దానికిలోపంబును, ప్రత్యయంబుడిత్తుగావునటిలోపంబును దీర్ఘాణామిత్యాది సూత్రముచేత హ్రస్వంబును గలుగును॥ ఉ॥ ఆత్మ- ఆత్మలు, మహిమ మహిమలు గరిమ గరిమలు, ఇత్యాదులు, డాప్రత్య యంబు లేనిపక్షమందు, అస్యేషాంచవాలుగంతస్య అను సూత్రముచేతనకా రంబునకు లోపంబువచ్చును॥ ఉ॥ ఆత్మము-మహత్త్వవిశిష్టుఁడు, ఆత్మఁ డు-మహిమము, గరిమము-ఇత్యాదులు॥

౮॥ సూ॥ డుస్స్యాత్సదారాజ్ఞః॥ వృ॥ రాజన్శబ్దాత్పరస్యసో ర్నిత్యం డుస్స్యాత్॥అయమపిప్రత్యయఃడాప్రత్యయవత్॥

టీ॥ రాజ్ఞః-రాజన్శబ్దమునకు, డుః, డుప్రత్యయము, సదా-నిత్య ముగా, స్యాత్-అగుననఁగా రాజన్శబ్దంబునకు డుప్రత్యయంబు నిత్యంబుగా వచ్చునని తాత్పర్యము. ఈప్రత్యయమును డాప్రత్యయమువలెనేయునిదా బు గునది॥ ఉ॥ రాజు రాజులు ఇత్యాదులు॥

౯॥ సూ॥ సాన్తాదపయఃప్రభృతేస్లోపః॥ వృ॥ ఉత్తరసూత్రాద్వేత్య పకృష్యతే॥పయోగణాతిరిక్తసాంతస్యలోపోవాస్యాత్॥

టీ॥ అపయఃప్రభృతేః- పయోగణవ్యతిరిక్తమైన, సాన్తాత్. సకా రాంతశబ్దముకంటెఁ బరమైన, స్లోపః.సకారలోపము, స్యాత్. అగుననఁ గాఁ బయోగణవ్యతిరిక్త సకారాంతశబ్దాంత మందున్న సకారంబునకు లోపంబు వచ్చునని తాత్పర్యము ॥ ఉ ॥ తేజము, యశము, మనము, శిర ము, ధనువు, జటాయువు ఇత్యాదులు, ఇచట నుత్తరసూత్రమందలి వాకా రం బపకర్షింపఁ బడుటవలన నీకార్యంబు వైకల్పికముగావున సకార లోపము లేని పక్షమందుద్విత్వోత్వములు రాఁగాఁ దేజస్సు యశస్సు, మ నస్సు, శిరస్సు, ధనుస్సు, అనియును ద్విత్వంబు దీర్ఘతోబహుళమను బహుళ గ్రహణమువలన, మనసు, సదసు, శిరసు అనియును రూపంబగు॥

౧౦॥ సూ॥ అన్యేషాంచవాలుగన్తస్య॥ వృ॥ సాన్తాతిరిక్తానాంహాలం తానామంతిమస్యలుగ్వాస్యాత్॥

టీ॥ అన్యేషాంచ-ఇతరశబ్దములయు, అన్తస్య-అంత్యవర్ణమునకు, లుక్-లోపము, వా-వికల్పముగా, స్యాత్-అగును, అనఁగా సకారాంతశబ్దంబులకంటె నన్యంబులగు హలంతంబులైన హలంతశబ్దంబుల యంత్యవర్ణంబునకు లోపంబువికల్పంబుగా నగునని తాత్పర్యము॥ ఉ॥ జగము-జగత్తు యిత్యాదులు చకారములవలన నంత్యహల్లుకంబెఁ బూర్వంబైనయచ్చున కజంతరంబు నునచ్చు॥ ఉ॥ పథము- ఇత్యాది- ఈహల్లోపము గొన్నిమొదల నిత్యంబు॥

౧౧॥ సూ॥ ప్రాకృతభవసంస్కృతభవసంస్కృతవత్ప్రాకృతభవవికృతిభవాః॥ వృ॥ ప్రాకృతజన్యాంధ్రశబ్దాః ప్రాకృతభవవత్ప్రాకృతదేశ్యసమాస్సంస్కృతభవవత్ప్రాకృతసమాస్సంస్కృతసమాశ్చభవంతి॥

టీ॥ ప్రాకృతభవవికృతిభవాః- ప్రాకృతభవ- ప్రాకృతమందుఁబుట్టిన, వికృతి- తెనుఁగునందు, భవాః-పుట్టినశబ్దములు, ప్రాకృతభవసంస్కృత భవసంస్కృతవత్- ప్రాకృతభవవత్- ప్రాకృతభవములవలె, సంస్కృతభవవత్- సంస్కృతభవములవలె, సంస్కృతవత్- సంస్కృతములవలె, స్యుః-అగును, అనఁగాఁ బ్రాకృతభాషవలనఁ బుట్టిన తెనుఁగుశబ్దములు ప్రాకృత దేశ్యసమములును సంస్కృతభవ ప్రాకృత సమములును సంస్కృతసమ ప్రాకృతసమములు నైయుండునని తాత్పర్యము॥ ఉ॥ అంబరము- జముఁడు, అహి- ఇత్యాదులు॥

౧౨॥ సూ॥ వ్యతిరిక్తాభూయాంసః॥ వృ॥ ఇతరేతద్భవాఃభూయాంసస్సంతి॥

టీ॥ వ్యతిరిక్తాః-ఇతరములైన తద్భవములు, భూయాంసః, పెక్కులై, సంతి-ఉన్నవి, అనఁ గావర్ణాగమ లోపంబులచేత నిండుక వికారంబు నొందిన ప్రాకృతశబ్దంబులు ప్రాకృతభవవ్యపదేశంబులై పెక్కులు గానంబడుచున్నవని తాత్పర్యము॥ ఉ॥ శబ్దః-శబ్దో, శబ్దము-సింహః-సింఘో- సింగము, లాక్షా-లక్ఖా-లకక, పటుః-పడు-ఏడుగు, బుక్షమ్-రక్ఖమ్-రికక- ఇత్యా

దుఃలు॥

౧౩॥ సూ॥ వ్యతిరిక్తాస్సంప్రదాయతో వేద్యాః॥ వృ॥ స్పష్టం॥

టీ॥ వ్యతిరిక్తాః- ఇతరంములు, సంప్రదాయతః-శిష్టోపదేశ పరంపర వలన, వేద్యాః-తెలుఁగఁదగినవి-అనఁగా సంస్కృతభవంబులును దేశ్యంబులును లింగభేదాది విశేషంబులును సంప్రదాయసిద్ధములని తాత్పర్యము॥ ఉ॥ చందురుండు, సంద్రము, ఇత్యాదిశబ్దంబులు సంస్కృతభవంబులు, అందు-గోడ ఇత్యాదులు స్త్రీలింగంబులు చంచము- (ఇత్యాదయో దేశ్యాః॥ ప్రయోగవశాజ్జ్ఞేయాః) ఇత్యాదులు దేశ్యంబులు అందు- మేడ-ఇత్యాదులు స్త్రీలింగంబులు॥

౧౪॥ సూ॥ దేశ్యాదస్మద్యుష్మచ్ఛబ్దాత్సుజసోర్నామూ వురూచ స్తః॥

వృ॥ దేశ్యాత్ నాని ఇత్యస్మద్యుష్మచ్ఛబ్దాత్పరయోస్సుజసోః క్రమేణ నుమూ॥ వురూచ స్తః॥ ప్రథమాయామేదస్మదః ఇతి వక్ష్యమాణసూత్రేణైత్వే ఏతయోర్బహుత్వే మ ఇతి సూత్రేణ మకారాదేశే॥

టీ॥ దేశ్యాత్-దేశ్యములయిన, అస్మద్యుష్మచ్ఛబ్దాత్-అస్మద్యుష్మచ్ఛబ్దములకంటెఁ బరములయిన, సుజసోః-ప్రథమైకవచన బహువచనములకు, నుమూ-నుము అనునవియును వురూచ-వురు అనునవియును, స్తః-అగుచున్నవి, అనఁగా దేశ్యాస్మచ్ఛబ్దంబైన నా అనుదాని ప్రథమైకవచన ప్రథమాబహువచనములకుఁ గ్రమముగా- ను- ము- అనువర్ణకములువచ్చును దేశ్యయుష్మచ్ఛబ్దంబయిన నీ అనుదాని ప్రథమైకవచన ప్రథమా బహువచనములకుఁ గ్రమముగా- వు-రు-అను వర్ణకములు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నేను మేము-నీవు-మీరు- ప్రథమాయామేదస్మదః- అనియస్మచ్ఛబ్దంబున కేత్వంబును ఏతయోర్బహుత్వేమః అనిబహువచనమందు మకారంబును మీఁదఁజెప్పంబడంగలవు, యుష్మచ్ఛబ్దబహువచన మందు మీరలు అనియు నొకరూపంబు గలదు॥

౧౫॥ సూ॥ న్నుమ్మూన్హ్రస్వశ్చాదేరమితసిచ॥ వృ॥ ద్వితీయైకవచన బహువచనయోః క్రమేణన్నుమ్మూన్ ఆదేశౌ స్తః॥ దేశ్యయోరస్మద్యుష్మదోరాదేర్దీర్ఘస్యహ్రస్వశ్చ॥

టీ॥ అమి-ద్వితీయైకవచనమునకు, శసిచ-ద్వితీయాబహువచనమునకు, శసిచ-ద్వితీయాబహువచనమునకు, నమ్మా నుమ్ము అనునవి, స్తః- అగుచున్నవి, ఆదేః-మొదటిదానికి, హ్రస్వశ్చ, హ్రస్వమును-స్యాత్-అగును, అనఁగానానీశబ్దంబుల ద్వితీయైకవచనమునకు, న్ము-అనువర్ణకమును ద్వితీయాబహువచనమునకు మ్ము అనువర్ణకమును వచ్చును ముందున్నదీర్ఘమునకు హ్రస్వంబును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నన్ను మమ్ము-నిన్ను-మిమ్ము॥

౧౬॥ సూ॥ అన్యతరలుక్సంయుక్తస్య॥ వృ। సంయుక్తస్యాన్యతరలోపః॥

టీ॥ యుక్తస్య-సంయుక్తమునొకటి- అన్యతరలుక్-రెంటిలో నొకదానికిలోపమును, స్యాత్- అగును, అనఁగా ద్విత్వయుక్తములైన, న్నమ్ము- అనువర్ణములలో రెంటిలో నొక వర్ణమునకు లోపము వికల్పంబుగా వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నను-మము-నిను-మిము॥

౧౭॥ సూ॥ కిర్నజసః॥ వృ॥ అస్మద్యుష్మదోష్షష్ఠ్యాః కివర్ణకో న స్యాత్। ఇతాంజసఃకిశ్చేతిసూత్రస్యాపవాదః॥

టీ॥ జసః-షష్ఠీ విభక్తికి-కిః-కివర్ణకము, న-లేదు, అనఁగాషష్ఠీవిభక్తికిఁ గివర్ణకంబు రాదని తాత్పర్యము॥ ఉ॥ నాకు-మాకు, నీకు-మీకు, ఇతాంజసఃకిశ్చ అను సూత్రముచేత యుష్మచ్ఛబ్దంబునకుఁ గివర్ణకంబురాఁగానది దీనిచేత నిషేధింపఁబడినది॥

౧౮॥ సూ॥ ప్రథమాయామేదస్మదః వృ॥ ప్రథమావిభక్తౌపరతః అస్మచ్ఛబ్దస్యైకారాదేశస్స్యాత్॥

టీ॥ ప్రథమాయామ్- ప్రథమావిభక్తి పరమగుచుండఁగా, అస్మదః- అస్మచ్ఛబ్దమునకు, ఏత్-ఏకారాదేశము, స్యాత్-అగును, అనఁగానస్మచ్ఛబ్దంబునకుఁ బ్రథమావిభక్తి పరమగునప్పుడేకారాదంబంతాదేశంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నేను-మేము-సర్వాదేశంబని కొందఱంగీకరింతురు॥ ఉ॥ ఏను-ఏము-యుష్మచ్ఛబ్దంబునకును నీవు-మీరు-అనురూపంబులు గలవు॥

౧౯॥ సూ॥ ఏకయోశ్చబహుత్వేనః॥ వృ॥ అస్మద్యుష్మదోర్బహువచనేపరే మకారస్స్యాత్॥

టీ॥ ఏతయోః- ఈ రెంటికి, బహుత్వే బహువచనము పరమగుచుండఁగా, మః- మకారము, స్యాత్-అగునని, నీయస్మద్యుష్మచ్ఛబ్దంబులకు బహువచనము పరమగునపుడు మకారంబాదేశంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ మేము- మమ్ము- మాచేత- మాకొఱకు, మీరు-మిమ్ము మీచేత మీకొఱకు, ఇత్యాదులు॥

౨౦॥ సూ॥ హ్రస్వోటాదౌ నమౌ ద్వయోర్వచనయోస్స్యాతా మాత్మా॥ వృ॥ దేశ్యాత్మార్థాత్మశబ్దస్తృతీయాదివిభక్త్యాపంతః॥ హ్రస్వస్సన్ వచనద్వయే క్రమేణ నమవాక్ భవతి ప్రథమాద్వితీయయోః పరయో రేకవచనేస్మచ్ఛబ్దవద్బహువచనే యుష్మచ్ఛబ్దవద్భవతి॥

టీ॥ ఆత్మా- ఆత్మశబ్దము, టాదౌ- తృతీయాదివిభక్తిపరమగునపుడు- హ్రస్వ-హ్రస్వముగలుగఁగా, వచనద్వయే రెండువచనములయందు, నమౌ-నకారమకారములుగలదిగా, స్యాత్-అగును, అన్యయోః- ఇతరవిభక్తులయందు, ద్వయవత్- అస్మద్యుష్మచ్ఛబ్దంబులవలె, స్యాత్-అగుననఁగా దేశ్యాత్మకశబ్దంబయిన తా అనునది తృతీయమొదలగు విభక్తిపరమగునపుడు హ్రస్వమును బొంది ఏకవచనమందు నకారంబు గలదిగా బహువచనమందు మకారంబుగలదానగును ప్రథమాద్వితీయలు పరములగునపుడేకవచనమం దస్మచ్ఛబ్దంబువలె బహువచనమందు యుష్మచ్ఛబ్దంబువలెనగునని తాత్పర్యము॥ ఉ॥ తాను-తారు-తన్ను, తను-తమ్ము తను తనచేత, ఇత్యాదులు ఇచట ద్వయావత్ అను సామాన్యోక్తిచేతఁ దాము అనియును రూపంబుగలదు॥

౨౧॥ సూ॥ భూయిష్ఠ ఉభయార్థవాచీయః కశ్చిద్భవతి నిత్యబహువచనస్తస్యాజసో మశసో ల॥ వృ॥ యుష్మదస్మచ్ఛబ్దాతిరిక్తో యుష్మదస్మదర్థాభిధాయీ నిత్యబహువచనాంతో దేశ్యో యదిస్యాత్ తస్య జశ్యమన ఇతి శబ్దస్యజశ్శసోః క్రమేణ ములవర్ణకౌ స్తః॥

టీ॥ భూయిష్ఠః-విస్తారముగా, ఉభయార్థవాచీ- యుష్మదస్మదర్థకమైన,

నిత్యబహువచనః-నిత్యబహువచనాంతమైన, యః-ఏ- కశ్చిత్- ఒకానొకశబ్దము, భవతి-కలదో-తస్య-దానియొక్క, జసః ప్రథమాబహువచనమునకు, ము- మువర్ణాకమును, శసః-ద్వితీయాబహువచనమునకు, ల లవర్ణాకమును స్యాత్-అగును,అనఁగా యుష్మదస్మదుభయాదిక శబ్దార్థ వాచకములై నిత్య బహువచనాంతమైనయట్టి యొకానొకశబ్దంబు కలదేని దాని ప్రథమా బహువచనమునకు మువర్ణకంబును ద్వితీయా బహువచనంబునకు ల వర్ణాకంబును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ మనము-మనల॥

౭౬॥ సూ॥ ప్రాగ్వత్సర్వ భిసాదికేష్వన్యత్ర స్యాత్తృతీయాబహువచనా
దివిభక్త్యంతేష్వ యుష్మదస్మచ్ఛబ్దవత్॥

టీ॥ భిసాదికే - తృతీయాబహువచనము మొదలుగాఁగల, అన్యత్ర- ఇతరవిభక్తిపరముగునప్పుడు, సర్వమ్-సమస్తము, ప్రాగ్వత్-మునుపటివలెనే స్యాత్-అగును అనఁగా తృతీయాబహువచనాది విభక్తిపరంబగునప్పుడు సర్వంబును యుష్మదస్మచ్ఛబ్దవత్తుగానగునని తాత్పర్యము॥ ఉ॥ మనచేత మనకొ అను, మనవలన ఇత్యాదులు॥

౭౭॥ సూ॥ కవిభల్లటైః క్రియాణాం నామ్నాం చాల్లోప ఇష్యతే హ్యే
షు-ప్రథమైకవచనమాత్రే చ కృతౌ నాన్నాదయోపి కథ్యన్తే॥
వికృతౌ క్రియాణాం ప్రాతిపదికానాం చాకారలోప
ఇష్యతే లుప్తలేషు ప్రథమైకవచనమాత్రే నాంతప్రాతిప
దికానాం నకారాంతాన్యపి కథ్యంతే॥ ఆదిశబ్దాల్లాంతాద
యోపికథ్యంతే॥

టీ॥ వికృతౌ- ఆంధ్రమందు కవిభల్లటైః-కవిభల్లటులచేత-క్రియాణామ్- క్రియాపదములకును, నామ్నాంచ-ప్రాతిపదికములకును ఉల్లోపః- ఉకార లోపము ఇష్యతే హి-కోరఁబడుచున్నదిగదా-ఏషు-ఈలోపస్థలములందు, ప్రథమైకవచనమాత్రే- ప్రథమైకవచనమాత్రమందు, నాన్నాదయోపి-నకారాంతాదులును కథ్యన్తే చెప్పఁబడుచున్నవి, అనఁగా కవిభల్లటులనియెడు పురాతనలాక్షణికులచేతఁ దెనుఁగునందుఁ గ్రియాపదంబులయు నామంబులయును కొంతంబునకు లోపంబంగీకరింపఁబడుచున్నది యట్టిలోపప్రదేశములయం

షు నామంబుల యందద్విత్వంబులయిన సకారాంతాది శబ్దములు ప్రథమైకవచనమందే కానఁబడుచున్నవని తాత్పర్యము- హిశబ్దము ప్రయోగప్రసిద్ధినిఁ దెలియఁజేయుచున్నది॥ ఉ॥ యూఁదర్జనులు వత్తుసుహిఁ సుతులు సేవింతురా రాముని కన్గొనిచి-చన్గొనిచి-ఇత్యాదులు. అదిశబ్దముచేత లాంతాదులును గ్రహింపఁబడును॥ ఉ॥ కల్దాపి- విల్వాని- పేర్వాడి- గోష్ఠాకాపి, యిత్యాదులు॥

౪౮॥ సూ॥ ఇదమదసేతద్యత్తచ్ఛబ్దాశ్శబ్దాన్తరాన్వయే బహుళమ్
హ్రస్వంప్రపద్యదీర్ఘాద్విత్వముపర్యక్షరస్యజనయంతి ॥
వృ॥ శబ్దాంతరేణాన్వయే దీర్ఘా ఇదమదసేతద్యత్తచ్ఛబ్దాః॥
ఈ ఏ ఆ ఇతిశబ్దా హ్రస్వంప్రపద్యోపర్యక్షరస్య వికల్పేన
ద్విత్వంజనయంతి ఇదమదసేతచ్ఛబ్దానాందేశ్యా ఈశబ్దః॥
యచ్ఛబ్దస్య ఏశబ్దః తచ్ఛబ్దస్యాశబ్దః॥ ఊష్మవర్ణేషు పరేషు
రేఫఋకారయోః పరయోరిదన్న॥

టీ॥ శబ్దాన్తరాన్వయే-మఱియొక శబ్దముతో నన్వయము గలుగుచుండఁగా, దీర్ఘాః-దీర్ఘాంతములైన, ఇదమదసేతద్యత్తచ్ఛబ్దాః- ఇదమదసేతద్యత్తచ్ఛబ్దార్థములైన ఈ ఏ ఆ - అనుశబ్దములు, బహుళమ్- వికల్పముగా, హ్రస్వమ్-హ్రస్వమును, ప్రపద్య, పొంది-ఉపర్యక్షరస్య, మీఁది యక్షరమునకు, ద్విత్వమ్-ద్విత్వమును, జనయంతి-పుట్టించుచున్నవి అనఁగా ఇదమ్- అదస్- ఏతత్- వీనికి దేశ్య శబ్దంబు ఈ అనుశబ్దంబును తత్ అనువానిదేశ్యశబ్దంబు ఆ అనుశబ్దంబును మఱియొక శబ్దంబుతో నన్వయించు నప్పుడు తాము హ్రస్వమును బొంది మీఁది వర్ణమునకు వికల్పముగా ద్విత్వమును బుట్టించుచున్నవని తాత్పర్యము॥ ఉ॥ ఈదేశము-ఇద్దేశము-ఏదేశము, ఎద్దేశము ఆదేశము అద్దేశము ఆకాలము అక్కాలము ఏమరులు ఎమ్మరులు ఇత్యాదులు బహుళ గ్రహణముచేత శబ్దాంతరాన్వయము లేనినైనను ద్విత్వము॥ ఉ॥ ఎది ఎద్ది ఇది ఇద్ది అది అద్ది యిత్యాదులు ఈకార్యము శ ష స హ ర ఋకారంబులు, పరములగునప్పుడు లేదు॥ ఉ॥ ఆవస్యకుఁడు, ఆశంకరుఁడు, ఆసేన ఆహాయము ఆరాజు ఆఋషి యిత్యా

దులు సంయుక్తంబునకు లేదు॥ ఉ॥ ఆ ప్రోలు ఆత్రోవ అస్వర్గము॥

౫౫॥ సూ॥ దిస్స్యాత్సంబన్ధార్థేసర్వస్మాత్॥ వృ॥ స్పష్టం॥

టీ॥ సర్వస్మాత్- సమస్త శబ్దములమీఁద, సంబంధార్థే సంబంధార్థమందు, దిః, దివర్ణాగమము స్యాత్ అగును అనఁగా సమస్తశబ్దంబులమీఁద సంబంధార్థమందు, దివర్ణాగంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ రాజాది, బంటుది, ఇత్యాదులు॥

౫౬॥ సూ॥ యుష్మదస్మదాత్మభ్యఃన్వితివర్ణాగమః॥ వృ॥ ఏతేభ్యో డుఇతివర్ణాగమస్స్యాత్సంబంధార్థే॥ పూర్వసూత్రేణదివర్ణాగమేసిద్ధేపి॥

టీ॥ యుష్మదస్మదాత్మభ్యః, యుష్మదస్మదాత్మశబ్దములమీఁద, ద్వితివర్ణాగమః, డు, అనువర్ణాగమము స్యాత్, అగుననఁగా దేశ్యయుష్మదస్మదాత్మశబ్దంబులైన నాసితాఅనువానిమీఁద సంబంధార్థమందు డువర్ణాగంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నాదుసొమ్ము, నీదుకీర్తి తనదుమహిమ, ఇత్యాదులు దిస్స్యాత్తనుపూర్వసూత్రమందు సర్వస్మాత్తనుటవలన దివర్ణాగంబు నీనికినొకపక్షంబున వచ్చును॥ ఉ॥ నీది నాది తనది ఇత్యాదులు॥

౫౭॥ సూ॥ అ ఇ ఉ స్త్రీవిషయాః॥ వృ॥ స్త్రీలింగద్యోతకాః॥

టీ॥ అ ఇ ఉ అకార ఇకార ఉకారములు స్త్రీవిషయాః - స్త్రీలింగద్యోతకములు, స్యుః, అగుననఁగా అ ఇ ఉ అనువర్ణాగకములు లోక ప్రసిద్ధ వ్యావహారిక నామాంతమందు వర్తించుచున్నవని తాత్పర్యము॥ ఉ॥ గాంగారి గారు లచ్చ లచ్చి లచ్చు ఇత్యాదులు॥

౫౮॥ సూ॥ త్వార్థేతనశ్చ వికృతౌస్యాత్॥ వృ॥ త్వప్రత్యయార్థేతనవర్ణాగమశ్చస్యాత్॥

వికృతౌ, ఆంధ్రమందు, త్వార్థే. త్వప్రత్యయార్థమందు, తనశ్చ, తనవర్ణాగమము, స్యాత్ అగుననఁగాఁ దెనుఁగునందుఁ ద్వప్రత్యయార్థంబునందుఁ దనవర్ణకంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పెద్దతనము పిన్నతనము, దొరతనము ఇత్యాదులు॥

౫౯॥ సూ॥ సామన్యకవర్ణాగమస్స్యాత్సాన్నర్థే స్వాదుత్వమిపరే త

స్మిన్॥ వృ॥ ప్రాతిపదికాత్స్వార్థేకవర్ణకస్తస్మిన్పరే ఉత్వం పిస్యాత్॥

టీ॥ నామ్నః, ప్రాతిపదికముమీఁద, స్వార్థే స్వార్థమందుకవర్ణకః కవర్ణకము స్యాత్ అగును తస్మిన్ ఆకవర్ణకము పరేసతి పరముగు చుండఁగా, ఉత్వమపి, ఉకారమును స్యాత్ అగునఁగాఁ ప్రాతిపదికం బుమీఁద స్వార్థమందుఁ గవర్ణకంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ వెలఁది వెలఁదుక, పొలంతి పొలఁతుక పొలఁతి పొలఁతుక ఇత్యాదులు॥

౩౦॥ సూ॥ చురిః క్రియాపదానాంసర్వేషాంవర్తమానకాలేస్యాత్॥

వృ॥ సర్వస్మాద్ధాతోర్వర్తమానకాలేచువర్ణకస్స్యాత్॥

టీ॥ సర్వేషామ్, సమస్తములయిన, క్రియాపదానామ్, క్రియాప దములకు, వర్తమానకాలే, వర్తమానకాలమందు, చురిః, చు, అని, స్యాత్, అగునఁగా, సమస్తములయిన క్రియలకు వర్తమానార్థమందు చువర్ణకంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ జయించుచున్నాఁడు, గెలుచు చున్నాఁడు, కొట్టుచున్నాఁడు, చేయుచున్నాఁడు, జయించుచు, గెలుచు చు, ఇత్యాదులు॥

౩౧॥ సూ॥ ప్రతిషేధవాచినాంనిః॥ వృ॥ నిషేధార్థక్రియాణాంనివర్ణ కస్స్యాత్॥

టీ॥ ప్రతిషేధవాచినామ్ వ్యతిరేకమును జెప్పునట్టి క్రియాపదము లకు, నిః, నివర్ణకము, స్యాత్, అగునఁగా వ్యతిరేకార్థకములయిన క్రియావిశేషణములకు నివర్ణకంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ జయింపని వాఁడు గెలువనివాఁడు కొట్టనివాఁడు చేయనివాఁడు ఇత్యాదులు॥

౩౨॥ సూ॥ భూతార్థానాంనః క్రియాణాంస్యాత్॥వృ॥ స్పష్టం॥

టీ॥ భూతార్థానామ్ భూతార్థకములైన క్రియాణాంతు క్రియాపద ములకయితే నః నవర్ణకము స్యాత్ అగునఁగా భూతార్థకములైనక్రియా విశేషణములకు నవర్ణకంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ జయించినవాఁ డు గెలిచినవాఁడు కొట్టినవాఁడు చేసినవాఁడు ఇత్యాదులు॥

౩౩॥ సూ॥ కర్మాదేఃకర్తృత్వం ప్రథమావనవర్ణకశ్చేదస్యాత్సా ద్

త్॥ వృ॥ భూతార్థకక్రియావిశేషణస్యనవర్ణకశ్చస్యా
త్॥ వాస్తవకకర్తృవాచకపదాత్తృతీయ్యాఃప్రాప్తావ
సైనప్రథమావిధీయ్యతే॥

టీ॥ కర్మాదేః-కర్మాదికి, కర్తృత్వమ్-కర్తృత్వమును, ప్రథమా చ-ప్రథమయును, నవర్ణకశ్చ-నవర్ణకమును, తద్వత్-దానివలె, స్యాత్-అగును, అనఁగావిశేషణంబులగు క్రియలకర్మాదులకుఁ గర్తృత్వ బువచ్చును వాస్తవిక కర్తృవాచకంబుమీఁదఁ బ్రథమవచ్చును భూతార్థక క్రియావ్యవిశేషణములకు నవర్ణకంబు మునుపటివలెవచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నీవునుతించినరాజు- నీచేతనుతింపఁబడిన రాజనియర్థము. (అత్రనుతిక్రియాయాం కర్మణ భూతస్య రాజ్ఞః కర్తృత్వాతిదేశాత్ప్రథమా నవర్ణకో నివర్ణకస్యాప్యుపలక్షకః) ఇచ్చోటనుతియందుఁ గర్మంబయిన రాజునకుఁ గర్తృత్వం బతిదేశించుటం జేసి పద్యను బంధంబు లేదయ్యె వాస్తవిక కర్తృవాచక పదంబుమీఁదఁ దృతీయా విభక్తి ప్రసక్తముగాఁగా దానికనీసూత్రముచేతఁ బ్రథమయును విధింపఁబడియె- భూతార్థమున నవర్ణకమువచ్చుననుట నివర్ణకాదులకు పలక్షణము, నీవునుతింపనిరాజు- నీవుచేయుకార్యము- నీవుచేయుచున్నకార్యము. ఇత్యాదులు- ఆదిపదముచేతఁ గరణాదులకు గ్రహణంబు నీవుప్రహరించిన ఖడ్గము-ఇచటఁ గరణంబునకును, నీవుగోవునిచ్చిన బ్రాహ్మణుఁడు - ఇచట సంప్రదానమునకును, నీవు పూలుగోసినచెట్టు- ఇచట నధికరణంబునకును గర్తృత్వంబు॥

౩౮॥ సూ॥ షష్ఠీభవేద్ద్వితీయాతుల్యాతత్పురుషసంస్థితానామ్నామ్॥
వృ॥ ప్రాతిపదికేషుతత్పురుషసమాససంస్థితాషష్ఠీద్వితీ
యాతుల్యాస్యాత్॥

టీ॥ నామ్నామ్-ప్రాతిపదికములయొక్క, తత్పురుషసంస్థితా-తత్పురుష సమాసమందున్న, షష్ఠీ-షష్ఠీవిభక్తి, ద్వితీయాతుల్యా-ద్వితీయా- ద్వితీయావిభక్తితోడ, తుల్యా- సమానముగా, భవేత్-అగును, అనఁగాఁబ్రాతిపదికంబుల తత్పురుష సమాసమందున్న షష్ఠీవిభక్తిద్వితీయావిభక్తితోడఁ దుల్యంబుగానగునని తాత్పర్యము॥ ఉ॥ రామునిగుణములు - రామగుణ

ములు రాములగుణములు విష్ణురాణి- కసినేర్పు-ఇత్యాదులు॥

౩౫॥ సూ॥ ఇదుపోత్తమోత్తమానాంబహువచనఉపోత్తమేతఉద్భవతి॥వృ॥ అత్యోపాంత్యేకారయోర్బహువచనేపరేఉకారాదేశస్స్యాత్॥

టీ॥ బహువచనే- బహువచనము పరమగునపుడు, ఇదుపోత్తమోత్తమానామ్- ఇత్- ఇకారము- ఉపోత్తమ-ఉపోత్తమముగా, ఉత్తమానామ్- ఉత్తమముగాఁగలిగిన శబ్దములయొక్క, ఉపోత్తమేతః- ఉపోత్తమమయిన యికారమునకు, ఉత్-ఉకారము, భవతి-అగుచున్నది, అనఁగానికారంబుపాంత్యవర్ణము నంత్యవర్ణముగాఁగలిగిన శబ్దంబులకు బహువచనము పరంబగునపుడు పాంత్యంబయిన యికారంబునకు కారాదేశంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ బలిమి-బలుములు, కలిమి- కలుములు, చెలిమి-చెలుములు, ములికి ములుకులు, ఇత్యాదులు. వోసిలి వోసిళులు ఇత్యాదులయందాదేశ ళకారంబుమీఁదను. విరి విరులు ఇత్యాదులయందుఁ బహువదింగలుగదు॥

౩౬॥ సూ॥ అస్మద్యుష్మచ్ఛబ్దాచ్చైకత్వఇతోనినీ॥ వృ॥ ఇకారాంతాద్దేశ్యాస్మద్యుష్మద్విశేషణాదేకవచనే క్రమేణనినీవర్ణకౌ స్తః॥

టీ॥ ఇతః-ఇకారాంతములైన, అస్మద్యుష్మచ్ఛబ్దాత్- అస్మద్యుష్మదర్థములకంటెఁ బరముగా, ఏకత్వే-ఏకవచనమందు, నినీ - నినీయను వర్ణకౌ స్తః అగుచున్నవి, అనఁగానికారాంతంబులయిన దేశ్యాస్మద్యుష్మచ్ఛబ్దవిశేషణముల యేకవచనమందుఁ గ్రమముగా నినీయను వర్ణకములు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నేనుగవిని- నీవుకవివి- నేనుదండ్రిని-నీవుతల్లివి ఇత్యాదులు॥

౩౭॥ సూ॥ పరేషాంతు ధర్మోత్తమమధ్యమవత్।వృ॥ ఇకారాంతాతిరిక్తాస్మద్యుష్మద్విశేషణానాంతద్ధర్మార్థకక్రియాపరోత్తమపురుషస్యేవాస్మద్విశేషణస్యనువర్ణకో మధ్యమపురుషస్యేవయుష్మద్విశేషణస్యైకవచనే వువర్ణకశ్చభవతః॥

టీ॥ పరేషాంతు- ఇతరములకైతే, ధర్మోత్తమమధ్యమవత్- ధర్మ-

తద్ధర్మార్థకమొకటి, ఉత్తమమధ్యమవత్ - ఉత్తమపురుషమధ్యమపురుషములకువలె, స్యాత్-అగును, అనఁగానికారాంతవ్యతిరిక్తములయిన యస్మచ్ఛబ్దవిశేషణముల కేకవచన బహువచనములయందుఁ దద్ధర్మార్థక క్రియాపదోత్తమ పురుషమునకువలె నువర్ణక మువర్ణకములును యుష్మచ్ఛబ్ద విశేషణంబుల కేకవచన బహువచనముల యందుఁదద్ధర్మార్థక మధ్యమపురుషంబునకు వలె వునర్ణకరువర్ణకంబులును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నేనుభక్తుఁడను మేము భక్తులము, నీవుభక్తుఁడవు-మీరుభక్తులరు మేము కవులము మీరు కవులరు ఇత్యాదులు॥

౩౮॥ సూ॥ బహుషునమధ్యవత్॥ వృ॥ బహువచనేమధ్యమపురుషవన్న-అస్మచ్ఛబ్దవిశేషణబహువచనేతద్ధర్మోత్తమపురుషబహువచనస్యేవమువర్ణకఃయుష్మచ్ఛబ్దవిశేషణ బహువచనే తద్ధర్మ ప్రథమపురుషస్యేవ రువర్ణకశ్చ భవతీత్యర్థః॥

టీ॥ బహుషు బహువచనములందు, మధ్యవత్-మధ్యమపురుషమునకువలె, న- లేదు, అనఁగాయుష్మదస్మదుభయార్థకవిశేషణంబునకు, తద్ధర్మోత్తమపురుష బహువచనమునకువలె మువర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ మనముకవులము మనముభక్తులము ఇత్యాదులు॥

౩౯॥సూ॥ ఉతోచ్చసర్వేషు॥వృ॥సర్వేషుమువురువర్ణకేషుపరేషుఉకారస్యాకారాదేశస్స్యాత్॥ఉదాహరణంతూక్తమేవ॥

టీ॥ సర్వేషు-అన్నియుంబరములగునప్పుడు, ఉతః-ఉకారమునకు, అచ్చ-అకారమును, స్యాత్ - అగును, అనఁగాను మువురు వర్ణకములు పరములగునప్పుడు వాని యుకారంబున కకారాదేశంబువచ్చునని తాత్పర్యము॥ ఉదాహరణము మున్నుచెప్పఁబడినది- సర్వేషు అనుట చేతఁ గ్రియాపదంబులయుందు కారంబునకు నకారంబువచ్చును॥ఉ॥జయించుచున్నాఁడను-జయించుచున్నాఁడవు ఇత్యాదులు॥

౪౦॥ సూ॥ సర్వవిభక్తిస్సంస్కృతతుల్యా॥ వృ॥ సంస్కృతేయద్యదర్థే యాయావిభక్తిర్విహితాసైవ॥

మాసాంతవిధులును కార్యాః చేయఁదగినవి - అనఁగా సమాసాంతప్రత్యయవిధులు నాషవిభక్తికసులవలెఁ జేయఁదగినవియనితాత్పర్యము- అలరువిల్తుఁడు, అనుచోటఁదకారంబు వాలుగంటి- అనుచోటనిందుపూర్వకటికారంబు, తమ్మినూలి-అనుచోటనికారంబు, నలువ- అనుచోట- హ్రస్వంబు- ఇత్యాదులు॥

౪౩॥ సూ॥ లోపశ్చవిభక్త్యాదేశ్శబ్దేషుస్యాత్సమాసకాఙ్గేషు॥ వృ॥
సమాసకావయవేషుశబ్దేషువిభక్త్యదేర్లోపశ్చస్యాత్॥

టీ॥ సమాసకాఙ్గేషు-సమాసక- సమాసకములకు, అఙ్గేషు- అవయవములైన శబ్దేషు-శబ్దములయందు, విభక్త్యాదేః-విభక్తిమొదలయినదానికి, లోపశ్చ, లోపమును- స్యాత్- అగును, అనఁగాసమాసకావయవములైన శబ్దములయందు విభక్తిమొదలైన దానికిలోపమువచ్చునని తాత్పర్యము॥ఉ॥ వేల్పుదొర- రాచకొమరుఁడు, ఇత్యాదులు, అదిపదముచేతఁదమ్మికంటి-ఇత్యాదులయందుపమావాచకలోపంబును జవాదిసెట్టి యిత్యాదులయందుత్తరపదలోపంబును, చకారనుపలన, వేల్పులసెట్టు - పూవులతోట - యిత్యాద్యలుక్సమాసంబులును గ్రహింపఁబడు॥

౪౪॥ సూ॥ కేవలవికృతిపదైస్తస్సమాసకంతంబ్రువన్తివాక్యజ్ఞాః॥వృ॥
వాక్యజ్ఞాఃశుద్ధాంధ్రపదైర్యుక్తంసమాసంసమాసకమితి
బ్రువంతి॥

టీ॥ వాక్యజ్ఞాః-పండితులు, యః- ఏసమాసము, కేవలవికృతిపదైః- శుద్ధాంధ్రపదములతోఁ గూడినదో, తమ్-దానిని, సమాసకమ్-సమాసకమునుగా, బ్రువన్తి- చెప్పుచున్నారు, అనఁగా వ్యాకరణజ్ఞులు కేవలాంధ్రపదములతోఁగూడిన సమాసమును సమాసకమని చెప్పుచున్నారని తాత్పర్యము॥ ఉ॥ నిండుపున్నమనాటిజాబిల్లి వేల్పులతేట- తియ్యనిక్రొమ్మావితోఁటనీటు, యిత్యాదులు॥

౪౭॥ సూ॥ సంస్కృతవైకృతశబ్దైర్మిశ్రసమాసస్సఏవసిద్ధః॥
వృ॥ సంస్కృతాంధ్రపదైర్యుక్తోయస్సమాసస్సఏవమిశ్రసమాసఇతివిజ్ఞేయః॥

టీ॥ యః- ఏసమాసము, సంస్కృతవైకృతశబ్దైః- సంస్కృతాంధ్రశబ్దములతోఁగూడినదో, సఏవ-అదె-మిశ్రసమాసః-మిశ్రసమాసముగా, విజ్ఞేయః-ఎఱుఁగదగినది- అనఁగా సంస్కృతాంధ్రపదములతోడఁ గూడిన సమాసంబెద్దిగలదో యది యమిశ్రసమాసంబని తాత్పర్యము॥ ఉ॥ పద్మాకరవుఁదావిచెలువు ఫాలకడలిపట్టి రామణీయకము- సరైశ్వర్యలక్ష్మినెలవు యిత్యాదులు॥

౪౮॥ సూ॥ సంస్కృతపదేన పరిమితమాన్ధ్రపదంకర్మధారయో భవతి॥ వృ॥ స్వల్పమాంధ్రపదంసంస్కృతపదేనసమస్యకర్మధారయసమాసోభవతి॥

టీ॥ పరిమితమ్- స్వల్పమైన, ఆన్ధ్రపదమ్- తెనుఁగుపదము- సంస్కృతపదేన, సంస్కృతపదములోఁగూడి, కర్మధారయః- కర్మధారయసమాసముగా, భవతి-అగుచున్నది, అనఁగా స్వల్పమైన తెనుఁగుపదము సంస్కృతపదముతో సమసించి కర్మధారయ సమాసముగానగునని తాత్పర్యము॥ ఉ॥ వాఁడిసురియాఖనులు, వేఁడిపయోధారలు, కలికిభుజంగ కన్యకలు యిత్యాదులు- ఇచటస్వల్పత్వము షడ్వర్ణపర్యంతమని యెఱుఁగునది.

౪౯॥ సూ॥ స్వస్వవిభక్తివికారైర్బహవశ్చయథాతథంసమస్యన్తే॥ వృ॥ స్వస్వవిభక్తివికారైస్సంస్కృతపదైరాంధ్రపదాని తథావిధపదైస్సంస్కృతపదానిచసమస్యన్తే॥

టీ॥ బహవశ్చ- అనేకపదములును, స్వస్వవిభక్తివికారైః-స్వస్వ-నిమతమమొకటి, విభక్తివికారైః - విభక్తివికారములతోడ - యథాతథమ్ యథాయోగ్యముగా, సమస్యన్తే సమాసములగుచున్నవి అనఁగా సనేకంబులైన సంస్కృత శబ్దంబులు తెనుఁగు శబ్దంబులతోడఁ దెనుఁగు శబ్దంబులు సంస్కృత శబ్దంబులతోడ యథేచ్ఛముగా దమతమవిభక్తివికారములతోసమసించుచున్నవని తాత్పర్యము॥ ఉ॥ తెలిదమ్మికంటి గేహిని పుట్టింటిసంపత్తి పెంపు కలువకంటి కటాక్షంపుగుంపులు యిత్యాదులు॥


హలంతపరిచ్ఛేదము.

౫౦॥ సూ ॥ ఇతి శ్రీసకలభాషా వాగను శాసననన్న భట్ట విరచి
తాన్ధ్రశబ్దచిన్తామణౌ చతుర్థోఽ హలన్తపరిచ్ఛేదః॥

టీ॥ శ్రీ సకల భాషావాగను శాసనుండగు నన్నయ భట్టారకుచేత విరచింపఁబడిన యాంధ్రశబ్దచిన్తామణియందు నాలవదియైన.

హలంతపరిచ్ఛేదము.

ముగిసెను.



౧॥ సూ॥ ఉపకృతిపరిణతిసంవృతిభేదా త్త్రివిధా క్రియా॥ స్పష్టం॥

టీ॥ క్రియా-క్రియ, ఉపకృతిపరిణతిసంవృతిభేదాత్- ఉపకృతిపరిణతిసంవృతిభేదమువలన, త్రివిధా-ము త్తైఱంగులుగలది, స్యాత్- అగును, అనఁగాఁ గ్రియ యుపకృతియని పరిణతియని సంవృతియని మూఁడువిధములుగ లదిగా నుండునని తాత్పర్యము॥

౨॥ సూ॥ ప్రుషణ్వాదిరుపకృతిః॥ వృ॥ ప్రుషప్రుష్టాణుస్తుతౌ ఇత్యాది॥

టీ॥ ఉపకృతిః-ఉపకృతిక్రియ, ప్రుషణ్వాదిః- ప్రుషధాతువు మొదలుగాఁ గలది, స్యాత్ - అగుననఁగా నుపకృతి క్రియ ప్రుషప్రుష్టాణుస్తుతౌ ఇదిమొదలుగాఁగలదియని తాత్పర్యము॥

౩॥ సూ॥ అథభూజ్యాదిః పరిణతిః ॥ వృ ॥ భూసత్తాయాం జిజయే ఇత్యాది॥

టీ॥ అథ- పిమ్మట, పరిణతిః-పరిణతిక్రియ, భూజ్యాదిః- భూధాతువు జిధాతువు మొదలుగాఁగలది, స్యాత్ - అగుననఁగాఁ బరిణతిక్రియ భూసత్తాయాంజిజయే ఇదిమొదలుగాఁగలదియని తాత్పర్యము.

౪॥ సూ॥ అన్యాతురఞ్జివస్యాదిః॥ వృ॥ రఞ్జిరాగే వసనివాస ఇత్యాది॥

టీ॥ అన్యాతు-సంవృతిక్రియయైతే, రఞ్జివస్యాదిః- రంజిధాతువు వసధాతువు మొదలుగాఁగలది, స్యాత్ - అగుననఁగా సంవృతిక్రియ రఞ్జిరాగే వసనివాసే ఇదిమొదలుగాఁగలదియని తాత్పర్యము॥

౫॥ సూ॥ స్యాదుపకృతిః కృదన్తా॥ వృ॥ స్పష్టం॥ ఘఙ్ క్తిప్రత్యయాంతా॥

టీ॥ ఉపకృతిః - ఉపకృతిక్రియ, కృదన్తా- కృత్ప్రత్యయాంతముగా, స్యాత్-అగుననఁ గానుపకృతిక్రియ ఘఙ్ - క్తిన్ మొదలయిన కృత్ప్రత్యయ

మాంతమందుఁ గలదియై ప్రకృతియగునని తాత్పర్యము॥ ఉ॥ పోష నుతి స్తుతి అనుమతి సంతోష రోష మోహ ఛేద భేద విరోధ ఇత్యాదులు॥

౬॥ సూ॥ సాపరిణతిరయవరన్వితైవభవేత్ ॥ వృ॥ పరిణతిక్రియా అయ్అవ్అర్వర్ణకైరన్వితాభవతి॥

టీ॥ సాపరిణతిః-ఆపరిణతి క్రియ, అయవరన్వితైవ-అయ్, అవ్ అర్ అనువానితోఁగూడినది గానే, భవేత్ - అగుననఁగాఁ బరిణతి క్రియ అయ్ అవ్ అర్ అనువర్ణములతోడఁగూడి యప్రకృతియగునని తాత్పర్యము॥ ఉ॥ జయ్ క్షయ్ సంశ్రయ్ అనుభవ్ పరిభవ్ అపన్హవ్ భర్ వర్ హర్ - ఇత్యాదులు॥

౭॥ సూ॥ సంవృతిరహతాకారా॥ వృ॥స్పష్టః॥

టీ॥ సంవృతిః-సంవృతిక్రియ, అహతాకారా-అహత అనాదిష్టమైన ఆకారా- ఆకారముగలదిగా, భవేత్ - అగుననఁగాసంవృతిక్రియయుపదేశకాలమందు సిద్ధమైన స్వరూపముతోఁ గూడినదై ప్రకృతియగునని తాత్పర్యము॥ ఉ॥ రంజ వస అర్థ ఖచ గర్వ గణ దండ భజ ఇత్యాదులు॥

౮॥ సూ॥ జ్ఞేయంత్రివిధాసుచక్రియాస్వేవమ్॥వృ॥ స్పష్టం॥

టీ॥ త్రివిధాసు-త్రివిధములైన, క్రియాసుచ-క్రియలయందు, ఏవమ్ ఇట్లు, జ్ఞేయమ్ ఎఱుఁగునది, అనఁగానుపకృత్యాది భేదమువలన ముత్తెఱంగులుగల క్రియల యందిత్తెఱంగున లక్షణం బెఱుంగఁదగినది యని తాత్పర్యము॥

౯॥ సూ॥ తద్ధర్మవర్తమానాతీతాగామ్యర్థకాఃక్రియాజ్ఞేయాః॥ వృ॥ స్పష్టం॥

టీ॥ క్రియాః-క్రియలు,తద్ధర్మవర్తమానాతీతాగామ్యర్థకాః-తద్ధర్మ తద్ధర్మము, వర్తమాన-వర్తమానము, అతీత-భూతము, ఆగామి-భవిష్యత్తు, అర్థకాః-అర్థములుగలవిగా, జ్ఞేయాః- తెలియఁదగినవి, అనఁగాఁగ్రియలుతద్ధర్మార్థకములని నాలుగు విధములుగా భూతాద్యర్థత్రయ విలక్షణ

మైన యొండొకయర్థ విశేషము॥

౧౦॥ సూ॥ తత్రద్వితీయతుర్యాయాతౌ స్తస్సానుబన్ధకావేవ॥వృ॥తద్ధర్మాది క్రియాసువర్తమానభవిష్యదర్థకేఽనుబంధసహితఏవ॥

టీ॥ తత్ర-వానియందు, యా-ఏవి ద్వితీయ రెండవదియు,తుర్యా నాలువదియు నో- తౌ అవి సానుబన్ధకావేవ-అనుబంధముతోఁ గూడినవి గానే స్తః-అగుచున్నవి-అనఁగాఁదద్ధర్మార్థకాది క్రియలయందు రెండవదినాలుగవదియగు వర్తమానార్థకభవిష్యదర్థకములను బంధసహితములు గానే యుండునుగాని నిరనుబంధములుగా నుండవని తాత్పర్యము॥

౧౧॥ సూ॥ వసతిరనుబన్ధకస్స్యాద్యత్రలడర్థోవివక్షిత స్తత్ర॥ వృ॥ యత్రవర్తమానార్థోవివక్షిత స్తత్రవసధాత్వర్థ ఉన్న ఇతి దేశ్యఅనుబంధకోభవతి॥

టీ॥ యత్ర-ఎచ్చట, లడర్థః-వర్తమానార్థము, వివక్షితః- వివక్షితమో, తత్ర-అచ్చట,వసతిః-వసధాత్వర్థము, అనుబన్ధకః-అనుబంధకముగా స్యాత్-అగుననఁగాఁ క్రియాపదంబున కెచ్చట వర్తమానార్థంబు వివక్షితంబగునో యచ్చట వసధాత్వర్థమైన యున్నయనుశబ్దంబనుబంధకంబగు నని తాత్పర్యము॥

౧౨॥ సూ॥ అస్తిరనుబన్ధకస్స్యాద్యత్రలృడర్థోవివక్షితోధాతోః ॥ వృ॥భవిష్యదర్థోవివక్షితోయత్రతత్రకలఇత్యసధాత్వర్థః అనుబంధకస్స్యాత్॥

టీ॥ యత్ర-ఎచ్చట,లృడర్థః-భవిష్యదర్థము, వివక్షితః-వివక్షితమో, తత్ర-అచ్చట ధాతోః-ధాతువుమీద,అస్తిః- అసధాత్వర్థము, అనుబన్ధకః-అనుబంధకముగా, స్యాత్-అగుననఁగాఁ క్రియకెచ్చటభవిష్యదర్థము,వివక్షితంబగునో యచ్చటనసధాత్వర్థమైన కలయను శబ్దంబను బంధకంబగు నని

మాంతమందుఁ గలదియై ప్రకృతియగునని తాత్పర్యము॥ ఉ॥ పోష నుతి స్తుతి అనుమతి సంతోష రోష మోహ ఛేద భేద విరోధ ఇత్యాదులు॥

౬॥ సూ॥ సాపరిణతిరయవరస్విత్రైవభవేత్ ॥ వృ॥ పరిణతిక్రియా అయ్అవ్అర్వర్ణకైరన్వితాభవతి॥

టీ॥ సాపరిణతిః- ఆపరిణతి క్రియ, అయవరన్వితైవ- అయ్, అవ్ అర్ అనువానితోఁగూడినది గానే, భవేత్ - అగుననఁగాఁ బరిణతి క్రియ అయ్ అవ్ అర్ అనువర్ణములతోడఁగూడి యప్రకృతియగునని తాత్పర్యము॥ ఉ॥ జయ్ క్షయ్ సంశ్రయ్ అనుభవ్ పరిభవ్ అపహ్నవ్ భర్ వర్ హర్ - ఇత్యాదులు॥

౭॥ సూ॥ సంవృతిరహతాకారా॥ వృ॥స్పష్టం॥

టీ॥ సంవృతిః-సంవృతిక్రియ, అహతాకారా-అహత అనాదిష్టమైన ఆకారా- ఆకారముగలదిగా, భవేత్ - అగుననఁగాసంవృతిక్రియయుపదేశకాలమందు సిద్ధమైన స్వరూపముతోఁ గూడినదై ప్రకృతియగునని తాత్పర్యము॥ ఉ॥ రంజ వస అర్థ ఖచ గర్వ గణ దండ భజ ఇత్యాదులు॥

౮॥ సూ॥ జ్ఞేయంత్రివిధాసుచక్రియాస్వేవమ్॥వృ॥ స్పష్టం॥

టీ॥ త్రివిధాసు-త్రివిధములైన, క్రియాసుచ-క్రియలయందు, ఏవమ్ ఇట్లు, జ్ఞేయమ్ ఎఱుఁగునది, అనఁగాసుప్రకృత్యాది భేదమువలన ముత్తెఱంగులుగల క్రియల యందిత్తెఱంగున లక్షణం బెఱుంగఁదగినది యని తాత్పర్యము॥

౯॥ సూ॥ తద్ధర్మవర్తమానాతీతాగామ్యర్థకాఃక్రియాజ్ఞేయాః॥ వృ॥ స్పష్టం॥

టీ॥ క్రియాః-క్రియలు,తద్ధర్మవర్తమానాతీతాగామ్యర్థకాః-తద్ధర్మ తద్ధర్మము, వర్తమాన-వర్తమానము, అతీత-భూతము, ఆగామి-భవిష్యత్తు, అర్థకాః-అర్థములుగలవిగా, జ్ఞేయాః- తెలియఁదగినవి, అనఁగాఁ గ్రియలు తద్ధర్మార్థకములని నాలుగు విధములుగా భూతాద్యర్థత్రయ విలక్షణ

మైన యొండొకయర్థ విశేషము॥

౧౦॥ సూ॥ తత్రద్వితీయతుర్యాయాతౌ స్తస్సానుబన్ధకావేవ॥వృ॥తద్ధర్మ్యాది క్రియాసువర్తమానభవిష్యదర్థకేఽనుబంధ సహితఏవ॥

టీ॥ తత్ర-వానియందు, యా-ఏవి ద్వితీయ రెండవదియు,తుర్యా నాలువదియు నో- తౌ అవి సానుబన్ధకావేవ-అనుబంధముతోఁ గూడినవి గానే స్తః-అగుచున్నవి-అనఁగాఁదద్ధర్మార్థకాది క్రియలయందు రెండవదినాలుగవదియగు వర్తమానార్థకభవిష్యదర్థకములను బంధసహితములు గానే యుండునుగాని నిరనుబంధములుగా నుండవని తాత్పర్యము॥

౧౧॥ సూ॥ వసతిరనుబన్ధకస్స్యాద్యత్రలడర్థోవివక్షిత స్తత్ర॥ వృ॥ యత్రవర్తమానార్థో వివక్షిత స్తత్రవసధాత్వర్థ ఉన్న ఇతి దేశ్యఅనుబంధకోభవతి॥

టీ॥ యత్ర-ఎచ్చట, లడర్థః-వర్తమానార్థము, వివక్షితః- వివక్షితమో, తత్ర-అచ్చట,వసతిః-వసధాత్వర్థము, అనుబన్ధకః-అనుబంధకముగా స్యాత్-అగుననఁగాఁ క్రియాపదంబున కెచ్చట వర్తమానార్థంబు వివక్షితంబగునో యచ్చట వసధాత్వర్థమైన యున్నయనుశబ్దంబనుబంధకంబగు నని తాత్పర్యము॥

౧౨॥ సూ॥ అస్తిరనుబన్ధకస్స్యాద్యత్రల్రుడర్థోవివక్షితోధాతోః ॥ వృ॥భవిష్యదర్థో వివక్షితో యత్రతత్రకలఇత్యసధాత్వర్థః అనుబంధకస్స్యాత్॥

టీ॥ యత్ర-ఎచ్చట,ల్రుడర్థః-భవిష్యదర్థము, వివక్షితః-వివక్షితమో, తత్ర-అచ్చట ధాతోః-ధాతువుమీఁద,అస్తిః- అసధాత్వర్థము, అనుబన్ధకః-అనుబంధకముగా, స్యాత్-అగుననఁగాఁ క్రియకెచ్చటభవిష్యదర్థము,వివక్షితంబగునో యచ్చటసధాత్వర్థమైన కలయను శబ్దంబను బంధకంబగు నని

తాత్పర్యము॥

౧౩॥ సూ॥ భవతి క్రియాపదానాంత్రివిధానామించుగాగమః॥ వృ॥ ఉపకృతిపరిణతిసంవృతిక్రియాణాంస్వార్థఇంచుగాగమస్స్యాత్॥

టీ॥ త్రివిధానామ్-మూడువిధములుగల, క్రియాపదానామ్- క్రియాపదములకు, ఇంచుగాగమః-ఇంచుగాగమము, భవతి-అగుచున్నది, అనఁగా నుపకృత్యాది భేదమువలనఁ ద్రివిధములైన క్రియాపదములకు స్వార్థమందించుగాగమంబువచ్చునని తాత్పర్యము. ఈయాగమముకిత్తుగావున నంత్యావయవంబు గావచ్చు॥

౧౪॥ సూ॥ ణేశ్చ॥వృ॥ హేతుమణ్ణిజంతస్యాప్యయమాగమః॥

టీ॥ ణేశ్చ-ణ్యంతమునకును, ఇంచుగాగమః-ఇంచుగాగమము, భవతి-అగుచున్నది, అనఁగా హేతుమతిచ అనుసూత్రముచేత నెచ్చట ణిచ్ప్రత్యయంబు విధింపఁబడినదో యచ్చట నించుగాగమంబువచ్చునని తాత్పర్యము. ఈయర్థమందు ణిజంతక్రియలకు నీయాగమంబువచ్చు॥

౧౫॥ సూ॥ అనుబన్ధప్రార్థనయోర్వ్యతిరేకాదికేచచోపస్స్యాత్॥వృ॥అనుబంధేప్రార్థనార్థేణిజర్థేవ్యతిరేకార్థేచపరేఇంచుగాగమసంబంధిచోపకారాదేశస్స్యాత్॥ వర్తమానార్థకస్యోదాహరణం॥ పుష ధాతో ఘఞ్ ప్రత్యయేపోషఇతిరూపేభవతిక్రియాపదానామితి సూత్రేణ ఇంచుగాగమః పోషించు ఇవ్యవస్థాయాంచరిత్యాదిసూత్రేణచువర్ణకే- పోషించుచు- వసతీత్యాదిసూత్రేణఉన్నేత్యనుబంధకే- పోషించుచున్న-అనుబంధప్రార్థనేత్యాదిసూత్రేణచోపత్వే - పోషింపుచున్న - వ్యతిరేకార్థే ల్పటీలటితిసూత్రేణదువర్ణకే- పోషింపుచున్నాడు- వర్ణాగమో విశేషఇతిసూత్రేణ దీర్ఘే- పోషింపుచున్నాను- ఇతిరూ

పం॥ అత్ర చువర్ణకవ్యవధానే నవీశ్నేత్యనుబంధకే- ఇం
చుగాగమీయచోః పత్వం నేత్యం స్యే- పోషించుచున్నాం
డు - త్రివిధానామిత్యుక్తత్వాద్దేశ్యక్రియాణాం స్వార్థే
చుగాగమో న భవతి॥ కొట్టుచున్నాడు అథభవిష్యదర్థే పోషిం
చు ఇత్యవస్థాయాం కలేత్యనుబంధే పోషించుకల ఇతిరూపే
పత్వే చ వృత్తిరేకాదా వితి త్యాది వక్ష్యమాణసూత్రేణ అత్వే
వ్యతిరేకార్థే లృటీత్యాది సూత్రేణ డువర్ణకే - పోషింప
గలడు-అథ ప్రార్థనార్థే పోషించు ఇత్యవస్థాయాం॥ ఏక
త్వే థేత్యాది సూత్రేణైకవచనే మువర్ణకః బహువచనే డువ
ర్ణకః- అనుబంధప్రార్థనయోరిత్యాదిసూత్రేణ పత్వే-పోషిం
పుము,డు- అథణిజర్థే - పోషించు, ఇత్యవస్థాయాం ణేశ్చేతి
సూత్రేణ ఇంచుగాగమే అనుబంధేత్యాదిసూత్రేణచోః పత్వే
అనుబంధాదాకృతే॥ పోషింపించుచున్నాడు॥

టీ॥ అనుబన్ధప్రార్థనయోః-అనుబన్ధప్రార్థనార్థములందును, ణౌ-ణిజ
ర్థమందును వ్యతిరేకాదికే చ-వ్యతిరేకాద్యర్థమందును, చోః-చువర్ణమున
కు, పః-పకారము, స్యాత్-అగును,అనఁగానను బంధకము పరంబగునపు
డును ప్రార్థనార్థకము పరంబగునపుడును ణిచ్చు పరంబగునపుడును వ్య
తిరేకార్థకము పరంబగునపుడు నాది పదముచేతఁదుమున్న ర్థక సతిస ప్త
మ్యర్థకములు పరములగునపుడు నించుగాగమసంబంధియగు చువర్ణంబు
నకుఁ బకారాదేశంబువచ్చు నని తాత్పర్యము. వర్తమానార్థకమునకు దా
హరణము, పుష్ అను ధాతువుమీఁద ఘఙ్ఘురాఁగాఁబోష అని రూపంబు,
ఇంచుగాగమంబు, పోషించు-చరిత్యాది సూత్రముచేతఁజువర్ణకము,పోషిం
చుచు-వసతీత్యాది సూత్రముచేత, ఉవ్వానుబంధకము-పోషించుచున్న-అను
బన్ధప్రార్థనయోరిత్యాది సూత్రముచేతఁబత్వము, పోషింపుచున్న-వ్యతిరే
కార్థే లృటీలటిత్యాది సూత్రముచేత డువర్ణకము-పోషింపుచున్నాఁడు వ
ర్ణాగమో విశేషః అను సూత్రముచేత దీర్ఘము-పోషింపుచున్నాఁడు ఇట్లు
నుతింపుచున్నాఁడు, జయింపుచున్నాఁడు అనుభవింపుచున్నాఁడు భరిం(చు

న్నాఁడు వసించుచున్నాఁడు ఇత్యాదులు- ఇచటఁగొందఱు చువర్ణవ్యవధా నముచేతనున్నను బంధకము పరమగు నవుడించు గాగమ సంబంధియగుచు వర్ణంబునకుఁ జాదేశంబులేదని వక్కాణింతురు॥ ఉ॥ పోషించుచున్నాఁ డు నుతించుచున్నాఁడు జయించుచున్నాఁడు, ఇత్యాదులు- త్రివిధానాం అ నుటవలన చేశ్యక్రియలకు స్వార్థమందించు గాగమంబులేదు ॥ ఉ॥ కొట్టుచు న్నాఁడు, మ్రొక్కుచున్నాఁడు, ఇత్యాదులు-భవిష్యదర్థకమునకు దాహ రణము-పోషించు అనియుండఁగాఁగలాను బంధంబు పోషించుకల అనుబం ధము పరంబగుటచేతఁ బత్వము వ్యతిరేకాదావిత్యాది వక్ష్యమాణసూత్ర ముచేతనత్వంబును వ్యతిరేకార్థేఽల్పటీత్యాదిసూత్రముచేత డువర్ణకమును రాఁగా, పోషింపఁగలఁడు, ఇట్లునుతింపఁగలఁడు, జయింపఁగలఁడుకొట్టఁ గలఁడు, మ్రొక్కఁగలఁడు ఇత్యాదులు. ప్రార్థనార్థకమునకు దాహర ణముపోషించు - ఏకత్వేఽర్థేత్యాదిసూత్రముచేత నేకవచనమందు మువర్ణ కంబును బహువచనమందు డువర్ణకంబును అనుబన్ధ ప్రార్థనయోరిత్యా ది సూత్రముచేతఁ బత్వంబును రాఁగా, పోషింపుము-పోషింపుడు- నుతింపు ము- నుతింపుఁడు-మ్రొక్కుము మ్రొక్కుఁడు ఇత్యాదులు- ణిజర్థమునకు దాహరణము, పోషించు- ణేశ్చ అను సూత్రముచేత నించుగాగమంబును, అనుబన్ధేత్యాది సూత్రముచేత స్వార్థేఽంతుక్సంగించు వర్ణంబునకుఁ బత్వం బును అనుబంధాదులును రాఁగా పోషింపించుచున్నాఁడు నుతింపించుచున్నా డు మ్రొక్కింపుచున్నాఁడు పోషింపింపఁగలఁడు నుతింపింపఁగలఁడు మ్రొ క్కింపఁగలఁడు పోషింపింపుము, పోషింపింపుఁడు మ్రొక్కింపుము. మ్రొక్కిం పుఁడు ఇత్యాదులు వ్యతిరేకాదికు దాహరణము మీఁదఁజెప్పఁబడు.

౧౬॥ సూ॥ వ్యతిరేకాదౌభావినిచాత్స్యాత్॥ వృ॥ వ్యతిరేకార్థేభావి ష్యదర్థేచక్రియాంత్యవర్ణస్యాకారాదేశస్స్యాత్॥ ఆది పదాత్తుమునర్థేసతిస ప్తచ్యర్థేచ॥

టీ॥ వ్యతిరేకాదౌ-వ్యతిరేకాద్యర్థమందును, భావినిచ- భవిష్యదర్థ

మందును అత్ - అకారము, స్యాత్-అగుననఁగా వ్యతిరేకాద్యర్థమందును భవిష్యదర్థమందును క్రియాంత్యవర్ణంబునకకారాదేశంబువచ్చునని తాత్పర్యము ఆది పదముచేతఁ దుమున్నర్థేసతిసప్తమ్యాదులు గ్రహింపఁబడు॥ ఉ॥ పోషింపఁడు- పోషింపింపఁడు, మ్రొక్కఁడు మ్రొక్కింపఁడు, పోషింపక- పోషింపింపక - మ్రొక్కక- మ్రొక్కింపక పోషింపనర్హుఁడు పోషింపఁగలఁడు మ్రొక్కఁగలఁడు- యిత్యాదులు॥

౧౭॥ సూ॥ క్త్వాభూతయోఃక్రియాన్తస్యేత్॥ వృ॥ క్త్వార్థేభూతార్థేచక్రియాంతిమవర్ణస్యేకారాదేశస్స్యాత్॥

టీ॥ క్త్వాభూతయోః - క్త్వార్థభూతార్థములయందు, క్రియాన్తస్య- ధాత్వంత్యవర్ణమునకు, ఇత్- ఇకారము స్యాత్ అగుననఁగాఁ క్త్వాప్రత్యయార్థమందు భూతార్థమందును క్రియాంత్యవర్ణమునకికారాదేశంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషించి-పోషింపించి మ్రొక్కి-మ్రొక్కించి- పోషించిరి-పోషించితిని-పోషించితిరి, పోషించితిమి-మ్రొక్కిరి-మ్రొక్కితిని యిత్యాదులు॥

౧౮॥ సూ॥ ప్రథమైకవచనలోపస్తద్ధర్మాతీతయోః క్రియాణాంస్యాత్॥వృ॥క్రియాణాంతద్ధర్మార్థేభూతార్థేచప్రథమపురుషైకవచనలోపః॥

టీ॥ క్రియాణామ్- క్రియలకు, తద్ధర్మాతీతయోః తద్ధర్మార్థభూతార్థములందు, ప్రథమైకవచనలోపః- ప్రథమైకవచన, ప్రథమపురుషైకవచనమునకు, లోపః-లోపము-స్యాత్-అగుననఁగాఁ దద్ధర్మార్థమందును భూతార్థమందును క్రియాపదంబులప్రథమపురుషైకవచనంబునకు లోపంబువచ్చునని తాత్పర్యము॥ఉ॥ పోషించున్-మ్రొక్కున్-పోషించెన్-మ్రొక్కెన్ యిత్యాదులు॥

౧౯॥ సూ॥ వ్యతిరేకార్థేలృటిలటిడుఙ్స్యాత్॥వృ॥నిషేధార్థేభవిష్యదర్థేవర్తమానార్థేచ ప్రథమపురుషైకవచనస్యదువణిత్క

స్యాత్॥

టీ॥ వ్యతిరేకార్థే-వ్యతిరేకార్థమందును, లృటి-భవిష్యదర్థమందును, లటి-వర్తమానార్థమందును, డుక్- డువర్ణకము స్యాత్ అగుననఁగా వ్యతిరేకార్థమందును భవిష్యదర్థమందును వర్తమానార్థమందును క్రియాపదంబుల ప్రథమపురుషైకవచనంబునకు డువర్ణకంబువచ్చునని తాత్పర్యము ఉ॥ పోషింపఁడు, మ్రొక్కఁడు పోషింపఁగలఁడు, మ్రొక్కఁగలఁడు పోషించుచున్నాఁడు మ్రొక్కుచున్నాఁడు ఇత్యాదులు॥

౨౮॥ సూ॥ స్త్ర్యర్థేతునర్దుదీభవతః॥వృ॥ స్త్రీత్వేవ్యతిరేకభవిష్యదర్థయోః ప్రథమైకవచనస్యదువర్ణకఃవర్తమానార్థేదివర్ణకశ్చ స్తః॥

టీ॥ స్త్ర్యర్థేతునః స్త్ర్యర్థమందైతే-దుదీ- దుదివర్ణకములు, భవతః- అగుచున్నవిననఁగా, స్త్ర్యర్థంబున వ్యతిరేకార్థభవిష్యదర్థక ప్రథమపురుషైకవచనమునకు దువర్ణకంబును వర్తమానార్థక ప్రథమపురుషైక వచనమునకు దివర్ణకంబునువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ కాంతపోషింపదు, మ్రొక్కదు పోషింపఁగలదు, మ్రొక్కఁగలదు, పోషించుచున్నది - మ్రొక్కుచున్నది- ఇత్యాదులు॥

౨౯॥ సూ॥ అన్యస్మాచ్చాధాతోర్ధాతుత్వవివక్షయైవభవతీంచుక్ ॥

వృ॥ ధాతుభిన్నాత్ప్రాతిపదికాద్ధాతుత్వవివక్షాయామించుగాగమస్స్యాత్॥

టీ॥ అధాతోః- ధాతువుకాని, అన్యస్మాచ్చ- ఇతరశబ్దముమీఁదను, ధాతుత్వవివక్షయైవ, ధాతుత్వ ధాతువగుటయొక్క, వివక్షయైవ- చెప్పనిచ్ఛచేతనే, ఇంచుక్-ఇంచుగాగమము, భవతి-అగుచున్నది. అనఁగాధాతుభిన్నంబయిన మఱియొక శబ్దంబుమీఁద ధాతుత్వము వివక్షించునపుడించుగాగమంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పల్లవించె-అస్తమించె. అప్పగించె-తల్లడించె ఇత్యాదులు॥

౨౨॥ సూ॥ తిర్యగ్జడేషుకర్తృషు బహువచనంత్వైకవచనమేవస్యా
ద్భూతేతద్ధర్మేచ॥ వృ॥ భూతార్థేతద్ధర్మార్థేచతిర్యగ్జడే
షుకర్తృషుసత్సుబహువచనమేకవచనంస్యాత్॥

టీ॥ భూతే-భూతార్థమందు, తద్ధర్మేచ-తద్ధర్మార్థమందును, తిర్యగ్జడేషు-తిర్యగ్జడములు, కర్తృషుసత్సు-కర్తలగుచుండఁగా, బహువచనమ్-బహువచనము- ఏకవచనమేవ, ఏకవచనంబ-స్యాత్-అగును, అనఁగాభూతతద్ధర్మార్థముల యందుఁ బశుపక్ష్యాదితిర్యక్కులును నచేతనంబులును గర్తలగునపుడు బహువచనంబేకవచనంబే యగునని తాత్పర్యము॥ ఉ॥ చిలుకలురంజిల్లె-చివుళ్లువిలసిల్లె, చిలుకలురంజిల్లుఁ-చివుళ్లువిలసిల్లుఁ, ఇత్యాదులు॥

౨౩॥ సూ॥ అన్యత్రవువీ॥ వృ॥ తిర్యగ్జడేషుకర్తృషుసత్సుభూతతద్ధ
ర్మార్థాన్యేషువ్యతిరేకభవిష్యదర్థయోఃవర్తమానా
ర్థేచబహువచనేక్రమేణవువివర్ణకౌస్తః॥

టీ॥ అన్యత్ర-తక్కిన యర్థంబులయందు, వువీ-వువివర్ణకంబులు, స్తః-అగుచున్నవి, అనఁగాఁదిర్యగ్జడములు కర్తలగునపుడు భూతతద్ధర్మార్థముల కంటెనన్యంబులగువ్యతిరేక భవిష్యదర్థంబుల బహువచనమందు వువర్ణకంబును వర్తమానార్థక బహువచనమందు వివర్ణకమునువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ చిలుకలురంజిల్లవు- చివుళ్లువిలసిల్లవు, చిలుకలురంజిల్లఁగలవు, చివుళ్లువిలసిల్లఁగలవు, చిలుకలురంజిల్లుచున్నవి- చివుళ్లువిలసిల్లుచున్నవి- ఇత్యాదులు॥

౨౪॥ సూ॥ స్త్రీవదేకవచనంతు॥ వృ॥ తిర్యగ్జడేషుకర్తృషుస్త్రీవదే
వవ్యతిరేకభవిష్యదర్థయోఃవర్తమానార్థేచ ప్రథమపురు
షైకవచనస్యదుదివర్ణకౌక్రమేణస్తః॥

టీ॥ ఏకవచనంతు-ఏకవచనమైతే, స్త్రీవత్- స్త్ర్యర్థమందువలె, స్యాత్-అగును, అనఁగాఁదిర్యగ్జడములుకర్తలగునపుడుస్త్ర్యర్థంబునందువలె వ్యతిరేక భవిష్యదర్థక ప్రథమపురుషైక వచనంబున దువర్ణకమును వర్తమానార్థక ప్రథమపురుషైకవచనమున దివర్ణకమును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ చిలుకరంజిల్లదు, చివురువిలసిల్లదు, చిలుకరంజిల్లగలదు , చివురువిలసిల్లగలదు, చిలుకరంజిల్లుచున్నది-చివురువిలసిల్లుచున్నది ఇత్యాదులు॥

౨౫॥ సూ॥ ఉత్వయుతౌవనకారౌస్యాతాంమధ్యోత్తమైకవచనానా
మ్॥ వృ॥ సర్వక్రియాసుఅర్థచతుష్టయేమధ్యోత్తమపురు
షైకవచనయోఃక్రమేణవుసువర్ణకౌ స్తః॥

టీ॥ మధ్యోత్తమైకవచనానామ్- మధ్యముపురుషైకవచనోత్తమపురు
షైక వచనములకు,ఉత్వయుతౌ-ఉకారముతోఁ గూడిన, వనకారౌ- వకార
నకారములు, స్యాతామ్-అగును,అనఁగాసమస్తక్రియలయందున్నయర్థంబుల
మధ్యమపురుషైక వచనములకు వువర్ణకము ఉత్తమపురుషైకవచనమునకు
నువర్ణకమును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషించుచున్నావు- పోషించితివి-
పోషింపఁగలవు, పోషింపవు పోషింతువు- పోషించుచున్నాను, పోషించితిని-
పోషింపఁగలను-పోషింపను-పోషింతును-ఇత్యాదులు॥

౨౬॥ సూ॥ సర్వేషాంబహువచనేరుఇతిస్యాత్॥ వృ॥ ఉత్తమపురు
షంవినాసర్వక్రియాణాంబహువచనేరువర్ణకస్స్యాత్॥

టీ॥ సర్వేషామ్-సమస్తక్రియలయొక్కఁ, బహువచనే- బహువచన
మందు-రు ఇతి-రు అనువర్ణకము, స్యాత్- అగుననఁగా నుత్తమపురుషంబు
నందప్ప సమస్తక్రియాపదంబుల బహువచనమందు రువర్ణకంబు వచ్చు నని
తాత్పర్యము॥ ఉ॥ పోషించుచున్నారు పోషించిరి పోషించితిరి పోషింపఁగ
లరు- పోషింతురు-పోషింపరు, పోషించెదరు-ఇత్యాదులు॥

౨౭॥ సూ॥ ఉత్తమస్యతుభవేన్మః॥ వృ॥ సమస్తక్రియాసూత్తమపురుషబ
హువచనస్యమువర్ణకోభవేత్॥

టీ॥ ఉత్తమస్యతు-ఉత్తమపురుషమునకైతే, మః-మువర్ణకము, భ
వేత్-అగుననఁగా సమస్త క్రియలయందుత్తమపురుష బహువచనమునకు,
మువర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషించుచున్నాము- మ్రొక్కుచు
న్నాము, పోషింపఁగలము- మ్రొక్కఁగలము, పోషింపము- మ్రొక్కము, ఇ
త్యాదులు॥

౨౮॥ సూ॥ ఏకత్వేథబహుత్వే ముడుజౌసంప్రార్థనార్థకేషుస్తః ॥
వృ॥ప్రార్థనార్థకక్రియాస్వేకవచనబహువచనయోర్ముడు
వర్ణకౌక్రమేణస్తః॥

టీ॥ అథ-పిమ్మట, సం(ప్రార్థనార్థకేషు-(ప్రార్థనార్థములయందు, ఏకత్వే-ఏకవచనమందు, బహుత్వే-బహువచనమందు, ముడుపౌ- ముడువర్ణకడువర్ణకములు, స్తః-అగుచున్నవి, అనఁగా (ప్రార్థనార్థక(క్రియలయందేకవచనమందు ముడువర్ణకమును, బహువచనమందు డువర్ణకమువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషింపుము-పోషింపుఁడు, (మ్రొక్కుము-(మ్రొక్కుఁడు- ఇత్యాదులు॥

౨౯॥ సూ॥ డౌచోర్లుక్తద్ధర్మే॥ వృ॥ తద్ధర్మార్థేదువర్ణకేపరేఽణుచుగాగమీయ్యచోర్లోపోవాస్యాత్॥ బిందుపరస్యేతివత్యుపూణసూత్రేణతకారశేషః॥లోపాభావే పోషింపుదురు॥

టీ॥ తద్ధర్మే తద్ధర్మార్థమందు, డౌ- డువర్ణకము పరమగుచుండఁగా- చోః-చువర్ణమునకు, లుక్ - లోపము స్యాత్-అగునన్ఁగాఁ దద్ధర్మార్థమందు డువర్ణకంబు పరమగునపుడించుగాగమసంబంధియగు చువర్ణంబునకులోపంబువచ్చునని తాత్పర్యము- తకారంబుమీఁదఁ జెప్పఁబడఁగలదు॥ ఉ॥ పోషింతురు పోషింతువు-పోషింతును-ఇత్యాదులు- ఈకార్యంబు వైకల్పికము గావున- పోషింపుదురు-పోషింపుదువు- అనియును- రూపంబుగలదు॥

౩౦॥ సూ॥ (ప్రథమైకస్యైద్భవేచ్చభూతార్థే॥ వృ॥ భూతార్థే(ప్రథమపురుషైకవచనాంతక్రియాపదస్యైకారస్స్యాత్॥ లఘ్వాదింఃన్వంతధాతోర్యకారసహితైకారస్యాత్॥

టీ॥ భూతార్థే-భూతార్థమందు, (ప్రథమైకస్య- (ప్రథమపురుషైకవచనమునకు, ఏత్-ఎకారము, భవేచ్చ-అగును,అనఁగాభూతార్థమందు(ప్రథమపురుషైకవచనాంతక్రియాపదంబున కేకారంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషించె-(మ్రొక్కె--ఇత్యాదులు- లఘ్వాదిన్వంతధాతువునకుయకారంబుతోఁ గూడిన యేకారంబు॥ ఉ॥ కనియె-ఇత్యాదులు॥

౩౧॥ సూ॥ డుతివర్ణకౌక్రమాత్తుసః॥ వృ॥ తద్ధర్మార్థేభూతార్థే చక్రమాద్డుతివర్ణకౌభవతః॥

టీ॥ డుతివర్ణకౌ-డువర్ణకతివర్ణకములు, క్రమాత్- క్రమమువలన, స్తః-అగుచున్నవి-అనఁగాఁ బూర్వసూత్రద్వయమునుంచి, తద్ధర్మే-భూతార్థే అనుపదద్వయమనువర్తించుచున్నది-గావునఁ దద్ధర్మార్థమందు డువర్ణకం

బును భూతార్థమందు తివర్ణకంబును వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషిం తురు-పోషింతువు మ్రొక్కుదురు-మ్రొక్కుదువు, పోషించితివి-పోషించితిరి, మ్రొక్కితివి-మ్రొక్కితిరి-ఇత్యాదులు॥

౩౨॥ సూ॥ నాద్యస్యాదేః॥ వృ॥ తద్ధర్మార్థకస్య ప్రథమపురుషైకవచనస్యదున॥

టీ॥ ఆద్యస్య-మొదటిదైన తద్ధర్మార్థముయొక్క, ఆదేః-ప్రథమపురుషైకవచనమునకు, న-లేదు-అనఁగా తద్ధర్మార్థక ప్రథమపురుషైక వచనమునందు దువర్ణకంబులేదని తాత్పర్యము॥ ఉ॥ పోషించుఁ-మ్రొక్కుఁ - ఇత్యాదులు॥

౩౩॥ సూ॥ ద్వయోశ్చభూతార్థే॥ వృ॥ భూతార్థకక్రియాపదప్రథమపురుషైకవచనబహువచనయో స్తివర్ణకోన॥

టీ॥ భూతార్థే-భూతార్థమందు, ద్వయోశ్చ-ఏకవచనబహువచనములకును- న- లేదు, అనఁగా భూతార్థకక్రియాపదప్రథమ పురుషముకవచన బహువచనములయందు తివర్ణకంబులేదని తాత్పర్యము॥ ఉ॥ పోషించె-పోషించిరి- మ్రొక్కె-మ్రొక్కిరి-ఇత్యాదులు॥

౩౪॥ సూ॥ బిన్దుపరస్యతకారో దోస్స్యాత్॥ వృ॥ బిన్దుపరస్యదోస్తకారస్స్యాత్॥ దౌహోర్లుక్తద్ధర్మేతిసూత్రేణ చువర్ణస్య లోపః॥

టీ॥ బిన్దుపరస్య-బిందువుకంటెఁబరమయిన, దోః-దువర్ణకమునకు, తకారః-తకారము, స్యాత్-అగునన‌ఁగా దౌహోర్లుక్తద్ధర్మే అను సూత్రము చేతఁజువర్ణకంబులోపింపఁగా బిందుపరమైన దువర్ణకంబునకుఁదకారాదేశంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషింతురు-పోషింతువు- ఇత్యాదులు॥

౩౫॥ సూ॥ భూతాదుత్తాం పరేషామిత్॥ వృ॥ భూతార్థకక్రియాపదాత్పరేషాంవునురుముపర్ణానాముకారస్యేకారస్స్యాత్॥

టీ॥ భూతాత్-భూతార్థకక్రియాపదముకంటె-పరేషామ్- పరములైనవర్ణకములయొక్క, ఉతామ్-ఉకారములకు, ఇత్-ఇకారము, స్యాత్ అ. గునన‌ఁగా భూతార్థకక్రియాపదంబుమీఁది, వు-ను-రు-ము-అనువర్ణములయం

బలియుకారంబున కికారాదేశంబువచ్చునని తాత్పర్యము॥ఉ॥ పోషించిరి-పోషించితివి-పోషించితిరి-పోషించితిని-పోషించితిమి-మ్రొక్కిరి-మ్రొక్కితివి-మ్రొక్కితిరి-ఇత్యాదులు॥

౩౮॥ సూ॥ లఘ్వేకాక్షరపూర్వక్రియాన్తిమస్యానయోఽభవేదిద్వా ॥

వృ॥అయంతభిన్నలఘ్వేకాక్షరపూర్వకక్రియాంతిమవర్ణస్యేకారోవాస్యాత్॥

అనయః-అయంతముగాని-లఘ్వేకాక్షరపూర్వక్రియాన్తిమస్య-లఘు-లఘువైన,ఏకాక్షర-ఒకయక్షరము,పూర్వ పూర్వముగాఁగల-క్రియాన్తిమస్య,ధాత్వంత్యవర్ణమునకు,ఇత్-ఇకారము, వా-వికల్పముగా-భవేత్-అగునని. గాన యంతంబుగానిదియయిలఘువయిన యొకయక్షరము-పూర్వమునందుఁగలక్రియకంత్యంబైనవర్ణంబున కికారాదేశంబువికల్పంబుగావచ్చునని తాత్పర్యము॥ఉ॥ఘటించె-ఘటియించెను-నటిచె-నటియించె-వధించె-వధియించె-ఇత్యాదులు లఘువనుటవలన రంజించె సాధించె ఇత్యాదులందును, ఏకాక్షరమనుటవలన- కరుణించె. విహరించె. ఇత్యాదులందును,అనయః-అనుటవలన, జయించె-నయించె,ఇత్యాదులందును,ఇకారాదేశంబులేదుబంతొకచోటఁబ్రాయోగంబున నగు॥ఉ॥ ఉత్తరించె-ఉత్తరియించె-ఇత్యాదులు॥

౩౯॥ సూ॥ త్విజ్మధ్యనామకాస్సన్తిమధ్యమపురుషాశ్చ- మేరమాన్తాశ్చ॥వృ॥ మధ్యమపురుషక్రియాశ్చరాంతమాంతక్రియాశ్చత్విజ్మధ్యనామకసంజ్ఞాస్స్యుః॥

టీ॥ మే-ఏవి,మధ్యమపురుషాశ్చ-మధ్యమపురుషక్రియలును, రమాన్తాశ్చ- రాంతమాంతక్రియలునో, తే-అవి,త్విజ్మధ్యనామకాః-త్విజ్మధ్యములనుపేరుగలవిగా, స్స్యుః- అగుసనఁగామున్నత్విజ్మధ్యంబులు కళలనిచెప్పఁబడినవిగాననని యేవియను నాకాంక్షకిచ్చోటఁబ్రసక్తిరాఁగా మధ్యమపురుష క్రియాపదములును రాంతమాంతక్రియాపదములును, త్విజ్మధ్యములని చెప్పఁబడినవిగాని తాత్పర్యము॥ ఉ॥ పోషించితివి పోషించితిరి-పోషించిరి-పోషించితిమి- ఇత్యాదులు॥

౪౦॥ సూ॥ చాంత్మనేపదాన్తేత్వృష్టౌ భావాగమస్స్యువేత్వాంస్స్యాత్ ॥

వృ॥ క్రియాఫలకర్తృగామితార్థకకొనుధాత్వాపరఇంచుగాగమీయచోరికారోఽంత్యాదేశోవాస్యాత్॥ దేశ్యక్రియాసుస్వార్థేంచుగాగమోనేతిధాత్వంతోకరస్యేకారః॥

టీ॥ ఆత్మనేపదార్థే- క్రియాఫలకర్తృగామితార్థకమైన, గృష్ణాత్, కొనుధాతువుపరమగునపుడు, ఆగమస్య- ఇంచుగాగమనుయొక్క, చోః, చువర్ణకమునకు, ఇత్వమ్, ఇకారము వా వికల్పముగా, స్యాత్, అగుననఁగాఁగ్రియాఫలకర్తృగామితార్థద్యోతకమగుకొనుధాతువు, పరమగునపుడించుగాగమసంబంధి చువర్ణమున కికారంబు వికల్పంబుగానంత్యా దేశంబగునని తాత్పర్యము॥ ఉ॥ పోషించికొనియె పోషించుకొనియె ఇత్యాదులు దేశ్యక్రియలయందు స్వార్థేంచు గాగమములేదు గావున ధాత్వంతోకారంబునకికారంబు॥ఉ॥ మ్రొక్కికొనియె మ్రొక్కుకొనియె ఇత్యాదులు॥

౩౯॥సూ॥రఞ్జతిఘట్యాదీనాంబిన్దోశ్చస్యాపిలావుభౌభవతః॥వృ॥రఞ్జరాగే ఘటచేష్టాయామిత్యాద్యకర్మకధాతుషు ఇంచుగాగమీయ్యాబిన్దోశ్చకారస్యాపిసంశ్లిష్టలకారౌభవతః॥ ఆదిపదాత్తద్భవస్యాపి ॥ దిత్వాభావేన ప్రయోగోస్తి॥

టీ॥ రఞ్జతిఘట్యాదీనామ్, రంజతిఘట్యాదిధాతువులయొక్క, బిన్దోః, సున్నకు చస్యాపి చకారమునకు, ఉభౌ, రెండైన లౌ, లకారములు భవతః, అగుచున్నవి, అనఁగారఞ్జరాగే ఘటచేష్టాయామిత్యాద్యకర్మక ధాతువులయించుగాగమసంబంధిబిందు చకారంబులకు రెండులకారంబులు సంశ్లిష్టంబులైయాదేశంబులగునని తాత్పర్యము॥ఉ॥ రంజిల్లు,ఘటిల్లు విస్తరిల్లు,ఇత్యాదులుఆదిగ్రహణముచేతఁదద్భవములకును॥ ఉ॥ అవటిల్లు నివ్వటిల్లు,ఇత్యాదులుద్విత్వాభావంబుగఁబ్రయోగంబులుగలవురంజిలునివ్వటిలు, ఇత్యాదులు॥

౪౦॥ సూ॥ నతుణౌభవేచ్చలోపోణ్యర్థేయోవర్తతేపరేతస్మిన్॥ వృ॥ రఞ్జఘట్యాదీనాంణిచిపరేలద్వయాదేశోన కిమిత్యుక్తే ణిజర్థేంచుగాగమేపరేలద్వయాదేశయోగ్యస్వార్థేంచుగాగమస్యలోపస్స్యాత్ ॥

టీ॥ ణౌతు ణిచ్చుపరంబగునపుడైతే న, లకారాదేశములేదు ణ్యర్థే ణిజర్థమందు యః, యేయించుగాగమము, వర్తతే,ఉన్నదో తస్మిన్ ఆఇం

చుగాగమము పరేసతి, పరముగుచుండఁగా లోపశ్చ, స్వార్థేంచుగాగమలోపము చ భవేత్ అగునవఁగా రంజతిఘట్యాదిధాతువులకు ణిచ్ఛపరంబగు న వుడుల కారద్వయాదేశము గలుగదు షట్యేవ మనిన ణిజర్థంబుగాగమము పరమగునపుడు లద్వయాదేశయోగ్యస్వార్థేంచుగాగమలోపంబు గలుగునని తాత్పర్యము॥ ఉ॥ రంజించెమమ్ము ఘటించెనకార్యము, ఇత్యాదులు॥

౪౧॥ సూ॥ పునరాగమః క్రియాణామ్॥ వృ॥ క్రియాణాం విశేషాగమస్స్యాత్॥

టీ॥ క్రియాణామ్ క్రియలకు పునః, విశేషమగున ఆగమః ఆగమము స్యాత్, అగుననఁగా క్రియాపదంబులకు విశేషాగమంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషించెదుక్ పోషించెదిక్ పోషించెదరు పోషింపకుము పోషింపక పోషించుడుక్ పోషించినక్ ఇత్యాదులు॥

౪౨॥ సూ॥ పర్యాప్తిమన్నతేతుసంకేతః॥ వృ॥ తత్సమక్రియాణామేవ స్తావదేవ సంకేతః॥ ఇతరాంశం సంస్కృతే సిద్ధం॥ పునరుక్తం దార్ఢ్యప్రదర్శనార్థం॥

టీ॥ మన్నతేతు నామతత్సమంబ్రైతే సంకేతః, సంకేతము పర్యాప్తిః సంపూర్ణము అఁగాఁ దత్సమక్రియలకుఁ జేయఁదగిన సంకేతం బింతియతక్కినయంశంబు సంస్కృతంబునంద సిద్ధంబని తాత్పర్యము, మరలఁజెప్పుట దార్ఢ్యప్రదర్శనార్థము॥

౪౩॥ సూ॥ సంప్రార్థనార్థకాదీత్॥ వృ॥ ప్రార్థనార్థకక్రియాపదాదీకారస్స్యాత్॥

టీ॥ సంప్రార్థనార్థకాత్ ప్రార్థనార్థకముమీఁద ఈత్ ఈకారము స్యాత్ అగుననఁగా ప్రార్థనార్థక క్రియాపదంబుమీఁద నీకారంబు వచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషింపుమీ పోషింపఁడీ ఇత్యాదులు॥

౪౪॥ సూ॥ ఏదాతౌ ప్రశ్నలక్షణౌ భవతః॥ వృ॥ క్రియాపదాదేకారాకారౌ ప్రశ్నద్యోతకౌ భవతః॥ సుబంతాదపి॥

టీ॥ ఏదాతౌ, ఏకార ఆకారములు ప్రశ్నలక్షణౌ ప్రశ్న అడుగుట

ను. లక్షణా ద్యోతకములు భవతః, అగుచున్నవి అనఁగాఁ గ్రియాపదంబులమీఁదనేకారాకారంబులు ప్రశ్నద్యోతకములుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నన్నుఁజూచితివే కృష్ణనలినసయన, కరుణఁబ్రోచితివా నన్నుఁగంసవైరి, సుఖంతంబు మీఁదనువచ్చు॥ ఉ॥ ఏమిటికే కృష్ణుఁజూడనేగితిరాధా, ఇత్యాదులు॥

౪౫॥ సూ॥ ఏదోతావ్యతిరేకాదపిసంప్రార్థనపరౌ క్రియాణాం స్తః ॥

వృ॥ క్రియాణాంమధ్యే విశేషార్థకా వేదోతౌ ప్రార్థనార్థద్యోతకౌ స్తః॥ అపిశబ్దాత్సందేహార్థాదావపి॥

టీ॥ క్రియాణామ్, క్రియలలోపల వ్యతిరేకాదపి వ్యతిరేకార్థకము మీఁదను ఏదోతౌ ఏకారఓకారములు సంప్రార్థనపరౌ, ప్రార్థనార్థకములుగా స్తః, అగుచున్నవి, అనఁగాఁ గ్రియాపదంబులలో వ్యతిరేకార్థకము మీఁదనేకారోకారములు ప్రార్థనాద్యోతకములుగావచ్చునని తాత్పర్యము॥ ఉ॥ నన్నురక్షింపవే కృష్ణనందతనయ కరుణవీక్షింపవో యన్నకడలిపట్టి, ఇత్యాదులు అపిశబ్దమువలన సందేహార్థమునందువచ్చు॥ ఉ॥ చూచునో చూడఁడో, ఇత్యాదులు॥

౪౬॥ సూ॥ భావేటవర్ణకోన్తే సర్వేషాంచ క్రియాపదానాంస్యాత్॥

వృ॥ సర్వక్రియాపదానామంతే భావార్థే టవర్ణకస్స్యాత్॥

టీ॥ సర్వేషామ్, సమస్తములైన, క్రియాపదానామ్, క్రియాపదములయొక్క, అన్తే, అంతమందు, భావే, భావార్థమున టవర్ణకః, టవర్ణకము, స్యాత్, అగుఁగాక, అనఁగా సమస్తక్రియాపదముల యంతమందు భావార్థమున, టవర్ణకంబువచ్చునని తాత్పర్యము॥ ఉ॥ పోషించుట, మ్రొక్కుట ఇత్యాదులు॥

౪౭॥ సూ॥ కర్మణ్యనుబన్ధస్స్యాత్పతిధాతుః కర్తృవచ్చతద్విధయః ॥

వృ॥ క్రియాణాంకర్మార్థే పతిధాత్వర్థక పడుశబ్దోనుబంధకస్స్యాత్తతః కర్తృప్రయోగవదున్నాను బంధకాదయః కార్యాస్స్యుః॥

టీ॥ కర్మణి, కర్మార్థమందు పతిధాతుః పడుధాతువు అనుబంధః, అనుబంధముగా స్యాత్, అగును తద్విధయః, తత్, దానియొక్క,

విధయః-కార్యములు, కర్తృవత్-కర్త్రర్థకమునకువలె, స్యుః- అగుచున్నవి, అనఁగాఁగ్రియలకుఁ గర్మార్థమందుఁ బడిధాత్వర్థమైనపఢుశబ్దంబనఁబడు బంధముగును దానిమీఁదఁగర్తృప్రయోగమునకువలెనున్నాను బంధము మొదలయిన కార్యములువచ్చునని తాత్పర్యము॥ ఉ। పోషింపఁబడుచున్నాఁడు, పోషింపఁబడితిమె- పోషింపఁబడఁగలఁడు, పోషింపఁబడు-పోషింపఁబడఁబు ప్రొంకఁబడుచున్నాఁడు, ఇత్యాదులు॥ ౨౬॥ సూ॥ అత్వాదితత్సమానామివ చేశ్యానాం క్రియాపదానాంచ॥ వృ॥ వ్యతిరేకాడాభావినీత్యాది సూత్రేణ విదీయ్యమానాత్వాదికార్యంతత్సమక్రియాణామివ చేశ్యాదిక్రియాణామపిస్యాత్ ॥ తత్ర తత్రోదాహరణంతూక్తమేవ॥

టీ॥ తత్సమానామివ-తత్సమక్రియలకువలె, దేశ్యానామ్- దేశ్యములయిన, క్రియాపదానాంచ-క్రియాపదములకును, అత్వాది-అత్వాదికార్యము స్యాత్-అగును, అనఁగావ్యతిరేకాడాభావినీత్యాది సూత్రముచేత విధింపఁబడిన యకారంబు మొదలుగాఁగలకార్యములు దత్సమ క్రియలకువలె దేశ్యక్రియలకును వచ్చునని తాత్పర్యము-ఉదాహరణమయ్యె మొదలఁ జెప్పఁబడినవి॥ ౨౭॥ సూ॥ వర్ణాగమోవిశేషఃపురుషేష్వర్థేషు చాపివచనేషు॥ వృ॥ ప్రథమాది పురుషేషు వర్తమానాద్యర్థేషు ఏకవచనాదివచనేషు విశేషవర్ణాగమస్స్యాత్॥

టీ॥ పురుషేషు-ప్రథమాదిపురుషములయందును, అర్థేషు-వర్తమానాద్యర్థములయందును-వచనేషుచాపి-ఏకవచనాదివచనములయందును, వర్ణాగమః-వర్ణాగమము, విశేషః-విశేషముగా, భవతి-అగుచున్నది, అనఁగాఁ బ్రథమపురుషము మొదలగు పురుషములయందును వర్తమానార్థము, మొదలగు నర్థములయందు నేకవచనము మొదలగు వచనములయందును వర్ణాగమంబు విశేషంబుగావచ్చునని తాత్పర్యము॥ ఉ। ఉన్నాఁడు-రాఁడు, [illegible] కాచె, కావఁడు-కావుము, పోయె-పోతివి, పంపె, చనియె, చనితివి, [illegible] అయ్యె అయితివి కాఁడు కమ్ము కావించె చూచుట, చూడఁడు, ఇత్యాదులు॥

౨౮॥ సూ॥ ఇతి శ్రీసకలభాషావాగనుశాసననన్నయభట్టవిరచితాన్ధ్రశబ్దచిన్తామణౌ పఞ్చమఃక్రియాపరిచ్ఛేదః॥

టీ॥ శ్రీ సకలభాషావాగనుశాసనుండగు నన్నయభట్టారకునిచేత విరచింపఁబడినయాన్ధ్రశబ్దచింతామణియందే నవదియగు క్రియా పరిచ్ఛేదము.

సమాప్తము.

